ప్రో: వడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పాపయ్యపేట చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.

# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 271 వెల : 4 శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

**ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు**

**ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం**

**కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల మిగతా2లో...

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

**నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై మిగతా2లో...

## సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

**తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ**



**హైదరాబాద్,సెప్టెంబర్18:** భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్టును కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటీష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు మిగతా2లో...



## ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

**ఏకకాలంలో 20 చోట్ల పెద్ద ఎత్తున తనిఖీలు**

**సిట్నివేదిక ఆధారంగా రంగంలోకి దగిన ఇడి**

**అమరావతి,సెప్టెంబర్ 18:**రూ.3,500 కోట్ల విలువైన ఏపీ లిక్కర్ స్కామ్ అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలో ఈడీ తనిఖీలు చేపట్టింది. మద్యం మిగతా2లో...

## ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో విమర్శలు

**మూడు పాటలను రాయించిన బిఆర్ఎస్**

**పాటలు విడుదల చేసిన కెటిఆర్**



**హైదరాబాద్,సెప్టెంబర్18:** ప్రభు త్వాన్ని విమర్శిస్తూ బిఆర్ఎస్ రూపొందించిన బతుకమ్మ పాటల సిడిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు. అవన్నీ రాజకీయ పాటలే కావడం గమనార్హం. పండగపూట సర్కారును విమర్శిస్తూ ఉయ్యాల అన్న చరణంతో ఈ పాటలను వండి వార్చారు. మార్పు మార్పని వలలో మనలను ముంచిండ్రే వలలో.. అంటూ ఓ పాట.. మార్పు మార్పని మనం చేయి గుర్తుకు ఓటేస్తె అంటూ మరో పాట.. ఆరు గ్యారెంటీలు ఉయ్యాలో మిగతా2లో...

## పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

**- బిఎసి సమావేశంలో నిర్ణయం**



**అమరావతి,సెప్టెంబర్ 18:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు- నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. . సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా ప్రతిపాదించింది. గురువారం మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా...

**కెటిఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్**


2లో

## ఆన్‌లైన్‌లో ఓట్లను డిలీట్ చేయలేం: కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:**ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగినట్లు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవి, అబద్ధమని ఈసీ పేర్కొన్నది. ఓట్లను ఆన్‌లైన్ డిలీట్ చేయలేరని ఎన్నికల సంఘం చెప్పింది. ఆన్‌లైన్ పద్ధతిలో ప్రజలు ఓట్లను డిలీట్ చేయడం కుదరదని, రాహుల్ గాంధీ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, బాధిత వ్యక్తి విజ్ఞాపన విన్న తర్వాతనే డిలీట్ ప్రక్రియ జరుగుతుందని ఈసీఐ ఓ ప్రకటనలో పేర్కొన్నది.కర్నాటకలోని అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్లు డిలీట్ అయినట్లు రాహుల్ చేసిన ఆరోపణలపై ఈసీ స్పందిస్తూ.. ఆ నియోజకవర్గంలో జరిగిన అక్రమాలను 2023లో ఈసీనే బయటపెట్టినట్లు పేర్కొన్నది. ఓటర్ల తొలగింపు కోసం ప్రయత్నాలు జరిగాయని, ఈ ఘటన పట్ల ఎన్నికల సంఘం ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు మిగతా2లో...

## దసరా ప్రయాణికులకు శుభవార్త

**7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసి**



**హైదరాబాద్,సెప్టెంబర్18:** దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ చర్యలు చేపట్టింది. ఈ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి, టీ-జీఎస్ఆర్టీసీ సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఏకంగా 7,754 స్పెషల్ బస్సులను నడపనుంది. ఈ బస్సులలో, 377 సర్వీసులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. దీంతో ప్రయాణికులు ఇంటి నుంచే తమ మిగతా2లో...

## హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

**దిశ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్18:** నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమ వుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగిం చి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ అంటే కేవలం మిగతా2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కి తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

# పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. 10 రోజుల పాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడి అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ- భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు- మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, విష్ణుకుమార్ రాజు తదితరులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ లు తగ్గించడంతో ధరలు తగ్గడం, ప్రజలకు కలిగిన లాభంపై ఇవాళ్టి సభలో ఆర్థిక మంత్రి కేశవ్ ప్రకటన చేయనున్నారు. ఈ ప్రకటనపై పలువురు ఎమ్మెల్యేలు మాట్లా డనున్నారు. కేంద్రాన్ని అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే, జలవనరుల శాఖపై నేడు చర్చ జరపనున్నారు. ఈ నెల 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్ సిక్స్ పథకాలు, 26న క్వాంటం, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30వ తేదీన రాయలసీమ- కోస్తా- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రధానంగా చర్చించనున్నారు. 20, 21, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవులు ఇచ్చారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అసెంబ్లీ సమావేశాలు జరపాలని బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నోత్తరాలతో పాటు జీరో అవర్ లోనూ సభలో మంత్రులు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

# దసరా ప్రయాణికులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు, తద్వారా కౌంటర్ల వద్ద నిరీక్షణ తప్పించుకోవచ్చు. సెప్టెంబర్ 30 న సద్దుల బతుకమ్మ , దసరా రోజు రోజుల్లో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఈ రద్దీని తట్టుకోవడానికి ప్రధాన బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటు లోకి వస్తాయి. అలాగే, పండుగలు ముగిసిన తర్వాత తిరిగి నగరానికి వచ్చేవారి సౌకర్యార్థం అక్టోబర్ 5, 6 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అదనపు ఛార్జీలు లేకుండానే సాధారణ బస్సుల టికెట్ ధరలకే ఈ సేవలు లభ్యం అవుతాయి. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఊరెళ్లే ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం టీ-జీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బస్టాండ్‌లో విచారించవచ్చు.

# రాగల మూడురోజులు భారీ వర్షాలు

## ● పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్,సెప్టెంబర్18:** తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య అనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు- సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి.

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను.నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

కుంభకోణం కేసులో నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. మరోవైపు ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. ధనుంజయరెడ్డి (ఏ-31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), బాలాజీ గోవిందప్ప (ఏ-33), పైలా దిలీప్ (ఏ-30)లు బెయిల్‌పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్‌నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏకకాలంలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలలోని 20 ప్రాంతాల్లో దాడులు జరిగాయి. మద్యం కుంభకోణం నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. లిక్కర్ స్కాంలో ఉన్న నిందితుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు జరిగాయి. నకిలీ ఇన్వాయిస్‌లు, పెంచిన మద్యం ధరల వెనుక భారీ స్కాం జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చి.. 12 మందిని అరెస్టు చేసింది.ఏపీ మద్యం కుంభకోణం మొత్తం విలువ రూ. 3,500 కోట్లుగా ఈడీ అంచనా వేసింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, పెంచిన బిల్లుల ఆధారంగా కిక్ బ్యాక్‌లు చెల్లింపులు జరిగాయని దర్యాప్తులో బయటపడింది. పలు కంపెనీలు, మద్య వ్యాపారాలకు సంబంధించిన కీలక వ్యక్తులు ఈ స్కాంలో ప్రమేయం ఉన్నట్లు- అనుమానం వ్యక్తం చేస్తోంది. ఫ్రంట్ కంపెనీలు ద్వారా డబ్బు లావాదేవీలు జరిగాయని ఈడీకి ఆధారాలు లభించాయి. కిక్ బ్యాక్‌ల కోసం తప్పుడు ఖర్చుల చూపులు, మేనిప్యులేటెడ్ బిల్లులు వాడారని ఆరోపణలు ఉన్నాయి. నిందితుల ఇళ్లు, ఆఫీసులు, గోదాములు, సంబంధిత అకౌంటింగ్ సంస్థల ప్రాంగణాల్లో శోధనలు జరుగుతున్నాయి.ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ రిపోర్టులు, ఐటీ- శాఖ సమాచారం ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. కుంభకోణంలో రాజకీయ సంబంధాల కోణాన్ని కూడా పరిశీలిస్తోంది. ఈడీ దాడుల్లో పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు-, డిజిటల్ డేటా, లావాదేవీల రికార్డులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. హవాలా మార్గంలో సుమారు వందల కోట్ల సొమ్ము తరలింపులు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ దాడులు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఈ కేసుకు సంబంధించిన ఇప్పటికే పలువురు నిందితులు.. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు అరెస్ట అయి.. బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో అరెస్ట్ అయి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సైతం బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాంటి వేళ.. ఈ మద్యం కుంభకోణంలో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఆ క్రమంలో చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు గురువారం ముమ్మర దాడులు నిర్వహించారు. దాదాపు 10 బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు- తెలుస్తోంది.ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ఆస్తులపై ఈడీ దృష్టి సారించినట్లు- సమాచారం. మద్యం వ్యవహారంలో పొందిన ముడుపులను షెల్ కంపెనీలకు పంపిన తద్వారా నల్ల ధనాన్ని వైట్‌గా మార్చారంటూ ఇప్పటికే రాజ్ కసిరెడ్డిపై సిట్ నిగ్గు తేల్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి.. సిట్ నుంచి ఈడీ సీనియర్ అధికారులు అందుకు సంబంధిందచిన సమగ్ర సమాచారాన్ని మూడు రోజుల క్రితమే తీసుకున్నట్లు- తెలుస్తోంది. మొత్తం 23 సూట్ కేసు కంపెనీలలో జరిగిన లావాదేవీలపై ఈడీ ఈ సందర్భంగా దృష్టి సారించినట్లు- తెలుస్తోంది. అలాగే ఇప్పటి వరకు సిట్ దాఖలు చేసిన చార్జిషీట్‌లోని నిందితుల ఆస్తులు, కంపెనీలపై సైతం ఈడీ దృష్టి సారించింది. అదే విధంగా హైదరాబాద్‌లో సిట్ స్వాధీనం చేసుకున్న రూ. 11 కోట్ల నగదు వివరాలను సైతం ఈడీ అధికారులు అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తోంది. ఈ దాడులు సమయంలో ఎప్పటికప్పుడు సిట్ అధికారులతో సంప్రదిస్తూ.. తమకున్న సందేహాలను ఈడీ అధికారులు నివృత్తి చేసుకుంటున్నారని సమాచారం. తిరుపతి, హైద్రాబాద్‌లోని మరి కొన్ని కంపెనీలపై కూడా ఈ దాడులు చేసేందుకు మరిన్ని బృందాలు ఇప్పటికే ఢిల్లీ నుంచి బయలు దేరినట్లు- తెలుస్తుంది. అందుకోసం ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తిరుపతిలో పలు బృందాలు ఎదురు చూస్తున్నాయి.

# ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఆగమే జేసింద్రు ఉయ్యాలో ...అంటూ మరో పాటను ఈ సందర్భంగా కేటీఆర్ ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ ఆత్మ.. ఈ గడ్డకు పరిమితమైన పూల సింగిడి. ఆడబిడ్డల పండుగ.. ఈ పండగపూట పురాణ గాథలు, కథలు, రామాయణ, మహాభారత ఘట్టాలను పాటలుగా పాడుతూ ఉంటారు. తరతరాలుగా వస్తున్న పాటల మాదిరిగా రాజకీయ విమర్శలను చేస్తూ పాటలు రాసి పాడించి మరీ వాటిని ఆవిష్కరించారు. ఈ పాటలు నిజంగా బతుకమ్మ దగ్గర పాడేలాన ఉన్నాయా..? పాడు తారా..? అనేది పక్కన పెడితే బతుకమ్మ లాంటి పండుగను కూడా రాజకీయ వేదికగా వాడుకునేందుకు యత్నిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. మొన్నటి వరకు బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసింది కవితమ్మ.. బ్రాండ్ అంబాసిడర్ ఆమెనే అంటూ చెప్పిన వాళ్లు సడెన్‌గా ఇవాళ మాటమార్చేశారు. బతుకమ్మకు బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని పాటల విడుదల సందర్భంగా చెప్పడం గమనార్హం. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ ను తెలంగాణ నుంచి వేరు చేసి రేవంత్ రెడ్డి మహిళల హృదయాలను గాయపరిచారన్నారు. ఈ నేల స్వభావం తెలిసిన పాలన మళ్ళీ రావాలని అన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మూడు పాటలను స్పెషల్‌గా రాయించామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగను గొప్పగా నిర్వహించామని చెప్పారు. కోటి మంది మహిళలను బతుకమ్మ చీరలతో గౌరవించిన నాయకుడు కేసీఆర్ అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తన పాలనలో ఆడపడుచులను కన్నతండ్రిలా చూసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మ మాయం చేశారంటూ విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బతుకమ్మ ఆడుకునే అవకాశం కేసీఆర్ ఇచ్చారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగ కోసం లంబాడీ ఆడబిడ్డలు ఎదురుచూస్తుంటారని మాజీ ఎంపీ మాలోత్ కవిత చెప్పారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విడుదల చేసిన బతుకమ్మ పాటలన్నీ రాజకీయ పాటలే కావడం విమర్శలకు తావిస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను తాను పుట్టిన ఊరు చింతమడక ఆహ్వానించింది. ఈ నెల 21న నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ పండుగకు రావాలంటూ గ్రామస్తులు కవితను ఆహ్వానించారు. కవితను సిద్ధిపేట జిల్లా చింతమడక వాసులు ఆహ్వానించడం విశేషం. తెలంగాణ భవన్‌లో రాజకీయ పాటలను బీఆర్ఎస్ విడుదల చేయడం, కవిత చింత మడకలో బతుకమ్మ పండుగకు వెళ్తుండటం హాట్ టాపిక్‌గా మారాయి.

# హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ- మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీ-వల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టు-కుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు- అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలని సూచించారు.

# ఆన్‌లైన్‌లో ఓట్లను డిలీట్ చేయలేం: కేంద్ర ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

ఈసీ తన స్టేట్మెంట్‌లో తెలిపింది.అలంద్ నియోజకవర్గ సీటును 2018లో బీజేపీ అభ్యర్థి సుబద్ గుత్తేదార్, 2023లో కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ పాటిల్ గెలిచినట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రాహుల్ టార్గెట్ చేయడం దురదృష్ట కరమని ఈసీ వర్గాలు పేర్కొన్నాయి. జ్ఞానేశ్ కుమార్ ఆర్నెల్ల క్రిత ం సీఈసీగా బాధ్యతలు చేపట్టారని, కానీ ఏడాది క్రితం అక్ర మా లు జరిగినట్లు రాహుల్ ఆరోపించినట్లు ఈసీ వర్గాలు తెలిపాయి.

# జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా...

## కెటిఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్

**హైదరాబాద్,సెప్టెంబర్18:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తానని కెటిఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్‌పై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కెటిఆర్ ఆలోచించాలని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. మూడున్నర సంవత్సరాల తర్వాత కెటిఆర్ ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ మంత్రి పొంగులేటి విమర్శించారు.

# ఈ నెల 18 న ఆటల పోటీలు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** మేరా యువ భారత్ ఆధ్వర్యం లో క్లస్టర్ బ్లాక్ స్పోర్ట్స్ మీట్ ఈనెల 18వ తేదీనగుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మం ఎ దేవిరెడ్డి ఆదేశాల మేరకు పెద్దకొడమాగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు కొమ్మాల పాటి కింగ్స్ యూత్ క్ల బ్ అధ్యక్షుడు బిక్షాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానంగా రన్నింగ్ రేస్, షార్ట్ పుట్, లాంగ్ జంప్ కబడ్డీ, వాలీబాల్, మొదలగు పోటీలలో గెలుపొంది న విజేతలకు కేంద్ర ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రి త్వ శాఖ, మేరా యువ భారత్ గుంటూరు వారిచే సర్టిఫికెట్లు అందజే యనున్నారు. ఈ ఆటల పోటీలకు 15సంవత్సరాలు నిండిన మరియు 29 సంవత్సరాల లోపు యువతీ యువకులు పాల్గొన వచ్చు అన్నారు. ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలోని యువ తీ యువకులను మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకా



రులు ముందుగా నమోదు చేసుకోవడానికి 9701204127 కు కాంటాక్ట్ చేయాలని తెలిపారు.సర్పంచ్ మరియు హెచ్ ఎం వీరాంజనేయులు అండ్ గ్రామ పెద్దలుపాల్గొన్నారు



# ప్రతిరోజు వ్యాయామం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత - స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**బి.యన్ రెడ్డి నగర్ సెప్టెంబర్ 18** గురువారం డివిజన్ పరిధిలో పర్యటించిన బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి గాయత్రి నగర్ బ్యాంకు కాలనీలలో జరుగుతున్న ఓపెన్ జిమ్ పనులను సంబంధిత ఇంజనీరింగ్ విభాగం డి ఈ దామోదర్ రావు తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఓపెన్ జిమ్ లను ప్రతి ఒక్కరూ



ఉపయోగించుకోవాలని మహిళలు,పిల్లలు సీనియర్ సిటిజన్స్ అందరూ వ్యాయామం చేయడం ద్వారా శరీరం దృఢంగా ఉంటుందని మానసిక పరిస్థితిని ఉత్తేజపరుస్తాయని అన్నారు. త్వరలోనే జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈకార్తీక్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కొండాపూర్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక పర్యటన

**-ప్రాథమిక ఆరోగ్యకేంద్రం.కస్తూరిబా పాఠశాల తనిఖీ**
**-ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన:**







**కొండాపూర్ న్యూస్ 9 :** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని. గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను.కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలోని తరగతి గదులు.రిజిస్టర్లు.వంటశాల. సామాగ్రి భద్రపరచు గది. పరిసరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని అన్నారు.విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు.తాజా కూరగాయలను.



వినియోగించాలని వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని అన్నారు.వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.పాఠశాల పరిసరాలలో పారిశుద్యం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఔట్ పేషెంట్. ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డ్ ను పరిశీలించారు.ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో జ్వర సర్వే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం సీజనల్ వ్యాధులు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించడం మురుగునీరు గ్రామాల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్లు ఏమైనా ఉన్నాయా అని అడిగారు.పి హెచ్ సి కాంపౌండ్ వాల్ కు సంబందించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇండ్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయి అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయి.ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి.ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్ లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.ఇంకా ఫోటో కాప్చర్ చేయనివి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు.ఈ కార్యక్రమలో కలెక్టర్ తో పాటు ఎంపీడీవో వేణు గోపాల్.తహసిల్దార్ అశోక్. ఎస్సై సోమేశ్వరి. ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు. మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి.ఆర్ ఐ రాజు.గృహ నిర్మాణ శాఖ అధికారులు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రెవిన్యూ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేవెళ్ల మాజీ ఎంపీ డా.జి.రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి**చేవెళ్ల మాజీ ఎంపీ డా.జి.రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం వారి నివాసంలో ఘనంగా జరిగాయి .ఈ వేడుకలలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రంజిత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. రంజిత్



రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నెపల్లి సాంబశివరావు , కృష్ణ గౌడ్ , కావూరి ప్రసాద్ , డి.ప్రభాకర్ , అల్లూరిబాబు , సాయికృష్ణ , జలపత్ వెంకటేష్ సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు

# అక్రమాలపై ప్రశ్నించినందుకు సిపిఎం నాయకులపై దాడి.

**- దాడి చేసిన వెలుగు అధికారు లపై చర్యలు తీసుకోవాలి.**

**తనకల్లు,సెప్టెంబర్19** శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం గ్రామంలోగల సంతోషి మహిళా సంఘం మొదటి లీడర్ కోమల,బుక్ కీపర్ నాగరాజు,సీ.సీ .రవీంద్ర, కలసి సుమారు 7 లక్షల 75 వేల రూపాయలను దుర్విని యోగం చేసి తమ సొంత అవసరా లకు వాడుకున్నట్లు గ్రహించిన సంఘం సభ్యులు సిపిఎం



నాయకులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ కు తెలుపగా ఆయన సంఘం సభ్యులతో కలిసి వెలుగు కార్యాలయానికి వెళ్లి పై అధికారులను కలసి విషయం తెలియచేయాలని ప్రయత్నిస్తుండగా సదరు నాగరాజు,మరియు రవీంద్ర, వెంకటేష్ ను నానా దుర్భాషలాడి అతనిపై దాడికి ప్రయత్నించారు. అక్రమాలపై ప్రశ్నిస్తున్న నాయకులపై దౌర్జన్యం చేయడాన్ని తనకల్లు మండల సిపిఎం నాయకులు శివన్న, సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న,తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.అంతేకాక వెంకటేష్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని సీసీ రవీంద్రను వెంటనే విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఆరోగ్యవంతమైన మహిళలు- శక్తివంతమైన కుటుంబం





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మహిళల అభ్యున్నత కోసం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభిమాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా 18 అక్టోబర్ 2025న గురువారం కారంపూడి మండలం గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 138 మందికి వైద్య సేవలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 70 మందికి కంటి పరీక్షలు జరపటం జరిగినది. ఈ కార్యక్రమంలో రక్తపరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, మిగతా వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు దోర్నాల బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో నారీ మహిళలకు పరిశుభ్రత గురించి, స్థూల కాయం గురించి ఋతుచక్రం, అసంక్రమణ వ్యాధులు, బిపి థైరాయిడ్, డయాబెటిస్, క్యాన్సర్, వివిధ రకాలైన రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్స్, గార్భాసయం, తదితర క్యాన్సర్ల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం లక్ష్మారెడ్డి, కంటి వైద్య నిపుణులు జివిఎల్ నారాయణ, గ్రామ పెద్దలు బ్రహ్మారెడ్డి, అంజి, దోర్నాల నాగిరెడ్డి, తదితరులు, వైద్య సిబ్బంది, రసూల్, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, రామ్మోహన్, రాము, విజయలక్ష్మి, సాగర్, కీర్తన, ఏఎన్ఎం రాణి, జయలక్ష్మి, సునీతా, సాహినా, ఆశాలు సావిత్రి, ఏసమ్మ, మేరి, విజయలక్ష్మి, జానీ బేగం, రమాదేవి, , పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: కార్పోరేటర్ ఆలే భాగ్యలక్ష్మి.

**చాంద్రాయణగుట్ట,** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు గౌలిపుర డివిజన్ కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం గౌలిపుర డివిజ న్లోని దానయ్య నగర్ శారద పబ్లిక్ స్కూల్ వద్ద ఆమె 6.5 లక్షలతో నూతన సివర్ లైన్, సిసి రోడ్డు పనులను ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆలలే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ...



గౌలిపుర డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తున్ననన్నారు. బస్తి వాసుల విజ్ఞప్తి మేరకు నూతనంగా సివర్ లైన్, సిసి రోడ్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గోలిపుర డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బస్తివాసులు ఆనంద్, శ్రీనివాస్, గౌలిపుర డివిజన్ బిజెపి అధ్యక్షులు ఈ. సుమన్ కుమార్ ముదిరాజ్, బిజెపి జిల్లా మీడియా కార్యదర్శి జి.రఘుకాంత్, బిజెపి నాయకులు రాజేష్, కే.రాజకుమార్ ముదిరాజ్, జమాల్పూర్ అశోక్, సిహెచ్. నర్సింగ్, గౌలిపుర ఏఈ తేజోవంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం





**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18** సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలోని విద్యార్థులకు బీజేపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య హాజరై,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా 2047 నాటికి, భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మోడీ నాయకత్వంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం నాలుగో స్థానంలో నిలిచిందని తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకొని, క్రీడారంగంలో సైతం భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలిపి,తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ,బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా సేవే పక్వాడ అభియాన్ కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా కన్వీనర్ నిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, రమేష్, జిల్లా కోశాధికారి రాజేంద్రప్రసాద్,బిజెపి నాయకులు కొమ్ము తిరుపతి, పవన్, సతీష్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు గట్టెపల్లి విద్యార్థులు.

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 18:** జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు గట్టెపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సుల్తానాబాద్ జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల లో గట్టెపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం వి. అన్నపూర్ణ, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, ఏ ఏ పీ సి చైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కవిత ఎమోషనల్‌గా నిర్ణయం తీసుకున్నారు



**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ కవిత రాజీనామా అంశంపై తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. కవిత రాజీనామాపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజీనామా ఆమోదించాలని ఇటీవల ఎమ్మెల్సీ కవిత ఫోన్ చేశారని.. ఎమోషనల్‌గా నిర్ణయం తీసుకున్నారు, పునరాలోచన చేసుకోవాలని చెప్పానన్నారు. ఈ విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. కాగా.. సెప్టెంబర్ 3వ తేదీన కవిత పదవికి రాజీనామా చేశారు. ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూనే.. సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. తర్వాత తన రాజీనామా ఆమోదించాలంటూ చైర్మన్‌ను కోరారు.ఆరోగ్యశ్రీ కింద ప్రైవేటు ఆసుపత్రులకు ఇచ్చే నిధులతో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని.. ఆరోగ్యశ్రీ, కోసం ఖర్చు చేసే నిధులతో ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి కేటాయించండి.. గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. నిమ్స్ తరహాలో అన్ని వైద్య కళాశాలను అభివృద్ధి చేయాలని కోరారు. యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇబ్బందులు తగ్గాలంటే ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేయాలన్నారు. విద్య, వైద్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని.. గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు.

## ఓ వైపు ఐటీ మరోవైపు ఈడీ హైదరాబాద్‌లో వరుస సోదాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** నగరంలో రెండో రోజు ఐటీ అధికారుల సోదాలుకొనసాగుతున్నాయి. వాసవి గ్రూప్ తోపాటు, కలాసా జ్యువెలరీ, క్యాప్స్ గోల్డ్ సంస్థలు ఐదేళ్లలో చెల్లించిన పన్నులపై అధికారు ఆరా తీస్తున్నారు. క్యాప్స్ గోల్డ్ కంపెనీ డైరెక్టర్ చందా శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల ఇళ్లలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. చందా కుటుంబ సభ్యులు, డైరెక్టర్లుగా ఉన్న పలు కంపెనీల్లో కీలక ఆధారాలను ఐటీ అధికారులు సేకరించారు.హైదరాబాద్‌తో పాటు వరంగల్లోనూ ఐటీ దాడులు జరుగుతున్నాయి. చందా శ్రీనివాసరావుతో పాటు, చందా అభిషేక్, చందా సుధీర్ నివాసాల్లోను ఐటీ అధికారులు తనిఖీలు కొనసాగిస్తున్నారు. అటు వాసవి బిల్డర్స్‌పై కూడా ఐటీ సోదాలు జరుగుతున్నాయి. నిన్నటి నుంచి వాసవి ఆఫీస్, వాసవి చైర్మెన్ విజయ్ కుమార్ యర్రం ఇంట్లో సోదాలు కొనసాగుతున్నాయి. రాత్రి అంతా వాసవి ఆఫీస్‌లోనే ఐటీ అధికారులు ఉండి మరీ సోదాలు నిర్వహించారు. ఈడీ సోదాలు..




కీలక పత్రాలు స్వాధీనంమరోవైపు సికింద్రాబాద్‌లోని వెస్ట్ మారేడుపల్లిలో ఈడీ సోదాలు జరుగుతున్నాయి. వెల్లింగ్టన్ ఎంక్లేవ్‌లో ఉన్న వ్యాపారవేత్త బూరుగు రమేష్, అతని కుమారుడు విక్రాంత్ నివాసాలపై ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. సోదాల్లో పలు కీలక పత్రాలను ఈడీ స్వాధీనం చేసుకుంది. కాస్సో లీగల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మహాదేవ జ్యూవెలర్స్‌తో పాటు రాజశ్రీ ఫుడ్స్‌లో బూరుగు విక్రాంత్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. మహాదేవ జ్యూవెలర్స్‌లో బంగారం కొనుగోలు, అమ్మకాల్లో అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. మహాదేవ్ జ్యూవెలర్స్ తోపాటు మరికొన్ని కంపనీలకు కూడా డైరెక్టర్‌గా ఉన్నారు విక్రాంత్. ఈ క్రమంలో మనీ లాండ రింగ్ , ఫెమా నిబంధనలు ఉల్లగించినట్లు ఈడీ గుర్తించింది. రాత్రి వరకు ఈడీ సోదాలు కొనసాగనున్నాయి.

## ఆ డబ్బు మొత్తం రేవంత్ రెడ్డి కక్కాల్సిందే

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి ధాన్యం టెండర్లలో వేల కోట్లు దోచుకున్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ డబ్బు మొత్తం రేవంత్ రెడ్డి కక్కాల్సిందే అని సుదర్శన్ రెడ్డి అన్నారు.ధాన్యం టెండర్లలో కుంభకోణం జరుగుతుందని బిఆర్ఎస్ చెప్పింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి వేల కోట్ల రూపాయలు దండుకున్నారని క్యాబినెట్ తేల్చింది. డబ్బులను జప్తు చేయాలని జీఓ నంబర్ 15 విడుదల చేసింది. ధాన్యం టెండర్ల కుంభకోణంపై డిపార్ట్‌మెంట్ ఎందుకు చర్యలు చేపట్టలేదు. రూ. 66 కోట్లను జప్తు చేయాలని క్యాబినెట్ ఎందుకు తీర్మానం చేసిందో చెప్పాలి అని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యం టెండర్ల కుంభకోణంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? తేలు కుట్టిన దొంగల్లా



తప్పించుకొని తిరుగుతున్నారు అని పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు.ఢిల్లీ పెద్దల ఒత్తిడి మేరకు క్యాబినెట్‌కు ఫైల్ వెళ్ళింది. టెండర్ విలువ కంటే రూ. 230 ఎక్కువ వసూలు చేశారు. ధాన్యం టెండర్ల కుంభకోణంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. రూ. 380 కోట్లకు రూ. 66 కోట్లు మాత్రమే జప్తు చేశారు. తప్పించుకోవడం కోసమే రూ. 66 కోట్లు జప్తు చేశారు. టెండర్లు నలుగురు వేస్తే ఇద్దరికి మాత్రమే ఎందుకు పెనాల్టీ వేశారు. మొత్తం డబ్బులు జప్తు చేయకుండా కేవలం రూ. 66 కోట్లు మాత్రమే ఎట్లా చేస్తారు. మొత్తం వ్యవహారంపై జ్యుడీషియరీ విచారణ జరపాలి అని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి



**చందంపేట, సెప్టెంబర్ 18 :** ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. జనహిత కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పోలియో నాయక్ తండాలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. తండాలో విద్యుత్, నీటి సమస్య ఉన్నట్లు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.వారం రోజులు తండాలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్పెషల్ ఆఫీసర్ జోసఫ్, తాసీల్దార్ శ్రీధర్ బాబు, ఎంపీడీఓ లక్ష్మి, మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, మాజీ జడ్పీటీసీ లచ్చిరాం నాయక్, పంచాయతీ రాజ్ డీఈ.లింగారెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, హరికృష్ణ, సాదిక్, బాధ్య నాయక్, మల్లారెడ్డి, మున్నయ్య యాదవ్, గిరి, ఏఈ రాజు, సతీశ్‌రెడ్డి, నారాయణ రెడ్డి, దామెర వెంకటయ్య ఉన్నారు.

## తెలంగాణ భవన్‌లో బతుకమ్మ సీడీ ఆవిష్కరణ


**హైదరాబాద్ :** బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో బతుకమ్మ సీడీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకురాలు తుల ఉమ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగను కేసీఆర్ గొప్పగా నిర్వహించారు. ఈసారి మూడు బతుకమ్మ పాటలు ప్రత్యేకంగా రాయించాం అని ఆమె తెలిపారు.అనంతరం కోవా లక్ష్మీ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగకు కేసీఆర్ ఆడబిడ్డలకు చీరలు కానుక ఇచ్చారు. ఆదివాసులు కూడా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నారు అని తెలిపారు.మాజీ ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ.. లంబాడీలు తీజ్ పండుగ ఘనంగా జరుపుకుంటారు. ఇప్పుడు లంబాడీలు కూడా బతుకమ్మ ఘనంగా జరుపుకుంటున్నారు. బతుకమ్మ పండుగ కోసం లంబాడీ ఆడబిడ్డలు ఎదురుచూస్తుంటారు అని కవిత పేర్కొన్నారు.ఎమ్మెల్యే సునీతా




లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పేద, గొప్ప, కులాలకు అతీతంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. బతుకమ్మ, బోనాలు కూడా తెలంగాణ ఉద్యమ రూపం తీసుకున్నాయి. ప్రభుత్వ ఆఫీసుల్లో బతుకమ్మ ఆడుకునే అవకాశం కేసీఆర్ ఇచ్చారు. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చీరలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు.చివరగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణలో అందరికి ఇష్టమైన పండుగ బతుకమ్మ. బతుకమ్మ పాటల్లో తెలంగాణ భాష తియ్యదనం ఉంటుంది. బతుకమ్మ పాటలు రాసినవాళ్లంతా సాధారణ మహిళలు. మన జీవితం ఎంత పొడవో.. మన పాటలు అంత పొడవు. తీజ్ పండుగ కూడా ప్రకృతిని పూజించే పండుగ. బతుకును పూజించే పండుగ బతుకమ్మ. బతుకమ్మలు పేర్చేవి తోట పువ్వులు కాదు.. బాట పువ్వులు. పూలనే దేవతలుగా పూజించే పండుగ బతుకమ్మ. బతుకమ్మకు గుడి లేదు.. మంత్రాలు లేవు.. పూజారి లేదు. బతుకమ్మ పాటల్లో జీవితాలు, మానవ సంబంధాలు ఉన్నాయి. మానవతా విలువలను కాపాడేది మహిళలే అని దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## రైతు భరోసా, రైతు బీమా బంద్

**ఆదిలాబాద్ జిల్లా :** ఆదిలాబాద్ జిల్లా లో గంజాయి సాగుపై పోలీసులు, ప్రభుత్వం సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. వాంకిడి మండలంలోని బనార్‌కొసారలో ఒక యువకుడు, చిన్నవాంకిడిలో మరొకరు గంజాయి విక్రయిస్తుండగా పట్టుబడ్డారు. అర్లి గ్రామ శివారులో పత్తి పొలాల్లో సాగు చేస్తున్న ఇద్దరు రైతులు కూడా అదుపులోకి వెళ్లారు. ఈ సంఘటనలు జిల్లాలో సమస్య తీవ్రతను బయటపెడుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది రైతులు పత్తి, కంది వంటి పంటల




మధ్యలో రహస్యంగా గంజాయి సాగు చేస్తున్నారు. అటవీ ప్రాంతాలు విస్తారంగా ఉండటం, పోలీసులు ప్రతి మూలలో నిఘా ఉంచడం కష్టతరమవ్వడం వల్ల, కొందరు ఈ అవకాశం వినియోగిస్తున్నారు. సాగు చేసిన మొక్కలను ఎండబెట్టి పొట్లాలుగా మార్చి, మహారాష్ట్ర, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు దళారుల ద్వారా రవాణా చేస్తున్నారు. ఈ దందా వల్ల కొందరు లక్షల్లో తక్షణం లాభాలు పొందుతున్నా. చివరికి జైలుశిక్షలు, జరిమానాలు తప్పడం లేదు.తెలంగాణ ప్రభుత్వం ఈ అక్రమాన్ని అరికట్టేందుకు పలు కఠిన చర్యలు తీసుకుంటోంది. పోలీసులు మాత్రమే కాకుండా.. ప్రత్యేక విభాగాలు కలిసి పనిచేస్తున్నాయి. గంజాయి సాగు లేదా విక్రయానికి పాల్పడిన రైతులకు రైతు భరోసా, రైతు భీమా వంటి కీలక పథకాల లబ్ధిని నిలిపివేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. అంటే.. గంజాయి సాగులో చిక్కితే కుటుంబానికి అండగా ఉండే ప్రభుత్వ సహాయం పూర్తిగా కోతకు గురవుతుంది.రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలు, సరిహద్దు మండలాల్లో ప్రత్యేకంగా "ఈగిల్ ఆపరేషన్" పేరిట క్షుణ్ణ తనిఖీలు జరుగుతున్నాయి. ఈ చర్యలలో డ్రోన్ల సహాయంతో పంటల పరిశీలన, రహస్య ప్రదేశాల్లో శోధన, సమాచారం ఇచ్చిన వారికి రహస్య రక్షణ వంటి చర్యలు ఉంటాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఈగిల్ బృందాలు గంజాయి మొక్కలను తవ్వి ధ్వంసం చేశాయి.జిల్లా టాస్క్‌ఫోర్స్ విస్తృతంగా తనిఖీలు చేస్తూ.. సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుంది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల తరహాలో గంజాయి వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక కిట్లు వాడుతున్నారు. దొరికిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెడుతున్నారు., జరిమానాలు విధించడం ద్వారా భయాన్ని కలిగించాలనే ప్రయత్నం చేస్తున్నారు.

## బతుకమ్మ, దసరాకు టీజీఎస్ఆర్టీసీ 7754 ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్ :** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను బస్సులను నడపడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. అలాగే, తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6వ తేదిల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను సంస్థ ఏర్పాటు చేయనుంది.హైదరాబాద్‌లో ప్రధాన బస్టాండ్‌లైన ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్‌తో పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడిపించనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఈ ప్రత్యేక బస్సులు నడుపుతోంది.దసరా స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో




ఖాళీగా వచ్చే బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరించనుంది. ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదివరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే సవరణ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. అవి యధావిధిగా ఉంటాయి."బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది. గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్ లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. ముఖ్యంగా ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్, తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక సదుపా యాలతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. పోలీస్, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా సంస్థ అన్ని చర్యలు తీసుకుంటోంది." అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ఆయన సూచించారు. టీజీఎస్ఆర్టీసీలో ఎంతో అనుభవం గల డ్రైవర్లు ఉన్నారని, వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవే స్తారని చెప్పారుబతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచా రం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-6944 0000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

## ఆయిల్ ట్యాంకర్ ఢీ మహిళ మృతి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 18:** సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి క్రాస్ రోడ్‌లో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారి దాటుతున్న ఒక మహిళను భారీ ఆయిల్ ట్యాంకర్ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో సదరు మహిళ ఆయిల్ ట్యాంకర్ టైర్ల కింద పడి.. ఆమె మృతదేహం నుజ్జు నుజ్జు అయింది. స్థానికులు వెంటనే స్పందించి..



పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. ముక్కలైన ఆ మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్‌ను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మృతురాలును గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీలు
## వివిధ విభాగాల్లో 3,488 ఉద్యోగాలు

**హైదరాబాద్ :** తెలంగాణలోని గురుకుల విద్యాసంస్థలు రాష్ట్ర విద్యా రంగంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. ఇటీవల ఖాళీలను నేరుగా నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేసినప్పటికీ.. ఇంకా సిబ్బంది కొరత కొనసాగుతోంది. ముఖ్యంగా మైనారిటీలకు సంబంధిం చిన గురుకుల విద్యా సంస్థల్లో పరిస్థితి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 3,488 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఈ నియామకాలు నేరుగా కాకుండా ఔట్‌సోర్సింగ్ విధానంలో జరగనున్నాయి. దీనికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేసి.. 31 విభాగాల్లో అవసరమైన సిబ్బందిని నియమించడానికి అనుమతి ఇచ్చారు. ఈ ఉద్యోగాలు పూర్తిగా ఔట్‌సోర్సింగ్ నియమావళి ప్రకారం భర్తీ చేయబడతాయి.గురుకుల విద్యాసంస్థలు




విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు ఆహారం, వసతి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో సమగ్ర అభివృద్ధి కల్పించడం లక్ష్యంగా పనిచేస్తాయి. కానీ, తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల పాఠ్య ప్రణాళిక అమలులో ఆటంకాలు కలుగుతున్నాయి. అందుకే ఈ ఖాళీల భర్తీతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ గురుకుల పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. బోధనలో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధ్యాయులతో పాటు నిర్వాహక సిబ్బంది పాత్ర కూడా ఎంతో కీలకం. ఈ నియామకాలు పూర్తవడం ద్వారా విద్యా వాతావరణం మరింత బలోపేతం అవుతుంది. విద్యార్థులకు సమయానికి పాఠాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయ సేవలు అందించే అవకాశాలు పెరుగుతాయి.ఈ పోస్టులకు అర్హత విషయానికి వస్తే ఆయా పోస్టులను బట్టి ఉంటుంది. కొన్ని పోస్టులకు సంబంధిత విభాగంలో డిగ్రీతో పాటు.. బీఈడీ పూర్తి చేయాల్సి ఉంటుంది. టెట్ లేదా సీటెట్ క్వాలిఫై కావాల్సి ఉంటుంది. జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు సంబంధిత విభాగంలో పీజీ పూర్తి చేసి ఉండాలి.

# ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్‌లు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5006.35 మెగావాట్లుగా ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు రాష్ట్రం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ పాలసీ ద్వారా రాష్ట్రంలో సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని 78.50 గిగావాట్లుకు పెంచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. మోడల్ స్కూల్, కేజీబీవీ వసతి గృహాల్లో 2138 సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన మాట్లాడారు.గ్రామస్థాయిలో సోలార్ రూఫ్‌టాప్‌లు..పథకం క్రింద గ్రిడ్ అనుసంధానిత రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఆ పథకం ద్వారా 3550 ఉత్పత్తి లక్ష్యంతో 415 పాఠశాలల్లో ఏర్పాటుకు టెండర్లకు పిలుస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్‌కు బ్యాంకర్లు మద్దతు కోసం ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని వివరించారు. సూర్యఘర్‌కు సహకరించాలని సీఎం చంద్రబాబు




బ్యాంకర్ల సమావేశంలో కోరారని గుర్తు చేశారు. ప్రభుత్వ భవనాలపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేసినట్లు చెప్పారు. త్వరలోనే గ్రామస్థాయిలో పంచాయతీ భవనాలపై సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.అర్హులైన వారికి ఉచితంగా సోలార్.ఏపీలోని అన్ని ప్రభుత్వం భవనాలపై 130 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాయని గొట్టిపాటి వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వమే ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో 9 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని రాష్ట్రం సాధించిందని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని ఆరోపించారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేశారని మండిపడ్డారు. గత వైసీపీ విద్యుత్ ఉత్పత్తిని పెంచకుండా, 9 చార్జీలు పెంచి ప్రజల మీద భారం వేసిందని విమర్శించారు..

# మండలిలో బొత్స వర్సెస్ అచ్చెన్న


**అమరావతి, సెప్టెంబర్ 18:** రైతులకు యూరియా సరఫరాతోపాటు వ్యవసాయ ఉత్పత్తులపై సభలో చర్చించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గురువారం ఏపీ శాసన మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధం కాగా.. వైసీపీ ఎమ్మెల్సీలు.. రైతులకు యూరియా అందడం లేదంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఆయన మాటలకు వైసీపీ ఎమ్మెల్సీలు అడ్డుతగిలారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఈ సమస్యలపై ఎప్పుడు కావాలంటే అప్పుడు చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ శాసన మండలి చైర్మన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.అదే సమయంలో మండలిలో వైసీపీ నేత బొత్స సత్యనారాయణ స్పందించారు. ఈ అంశం అత్యవసరమని.. అతి ముఖ్యమైనదని స్పష్టం చేశారు. దీంతో ఈ అంశంపై ఇప్పడే చర్చ జరగాలంటూ ఆయన పట్టుబట్టారు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతలో మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ.. ఈ రోజు



అజెండా ఉందని.. అందువల్లే ఈ సమస్యపై శుక్రవారం చర్చిద్దామన్నానని తెలిపారు.అంతేకానీ.. సభలో చర్చించకుండా తాము పారిపోవడం లేదంటూ వైసీపీ నేతలకు ఆయన చురకలంటించారు. ఈ అంశంపై చర్చ జరగాలి.. అసలు వాస్తవాలు ప్రజలకు తెలియలన్నారు. గత ప్రభుత్వం ఏం చేసింది.. ప్రస్తుతం ప్రభుత్వం ఏం చేస్తుందనేది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.అసలు యూరియా సమస్య ఎందుకు వచ్చింది. దీనిని ఎలా పరిష్క రించాం తదితర అంశాలపై చర్చించాల్సి ఉందాన్నారు. అందుకు సమయం ఇవ్వాలంటూ శాసనమండలి చైర్మన్‌ను మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. దీనిపై స్టేట్‌మెంట్ అంటే స్టేట్‌మెంట్ ఇస్తాను. లేదు డిస్కషన్ పెట్టాలంటే డిస్కషన్ పెడతామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ సభ ద్వారా చెబితే.. రైతులకు కనీస అవగాహన వస్తుందన్నారు. ఇంతలో మాజీ మంత్రి, శాసనమండలిలో వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందించారు. జగన్ ప్రభుత్వంలో యూరియా కొరతే లేదన్నారు. రైతులు ఎవరూ ఇలా క్యూలో నిలబడలేదని గుర్తు చేశారు. మరి ప్రస్తుతం ఆ సమస్య ఇప్పడే ఎందుకు ఉత్పన్నమైందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి నెలకొందంటూ కూటమి ప్రభుత్వంపై బొత్స మండిపడ్డారు.

# మండలిలో పోటాపోటీ నినాదాలు సభ వాయిదా

**అమరావతి, సెప్టెంబర్ 18:** ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. అయితే యూరియా, గిట్టుబాటు ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తము రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టుబాటు ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు.అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు




సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు.అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీడీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న అడుగుతూ వ్యాఖ్యానిం చారు ఎమ్మెల్యే. కాగా.. రేపు బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. రైతు ద్రోహి జగన్ అంటూ నినాదాలు చేసిన కావలి గ్రీష్మా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో పరిస్థితి గందరగోళంగా మారడంతో మండలి చైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

# పెన్షన్‌లు తొలగించలేదు ప్రచారాలు మానండి

**అమరావతి, సెప్టెంబర్ 18:** ఏపీ శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల్లో 50 ఏళ్లకు పింఛన్ పథకంపై చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. 50-59 వయసు మధ్య ఉన్నవారు 11,98,501 మంది పింఛన్ పొందుతున్నారని.. ప్రతి నెలా ఒకటో తేదీన పేదలకు పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్లను 3 వేల నుంచి 4 వేలకు ఒకేసారి పెంచామని... అర్హులకు ఎక్కడా పింఛన్లు తొలగించలేదని స్పష్టం చేశారు. పెన్షన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు స్పౌజ్ పెన్షన్ అందిస్తున్నామన్నారు. పెన్షన్‌లను 200 నుంచి వెయ్యి రూపాయలు చేసినా, ఆ తర్వాత నాలుగు వేలు చేసినా, 15 వేల వరకు పెన్షన్ అందిస్తోన్న ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదే అని మంత్రి చెప్పుకొచ్చారు 50 ఏళ్ళు పైబడిన వారకి పెన్షన్‌లకు పంపిణీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని తెలిపారు. నవంబర్ 2024 నుంచి ప్రతినెలా స్పౌజ్ పెన్షన్స్ మంజూరు చేస్తున్నామని అన్నారు. 50-59 వయసు మధ్య ఉన్నవారు 11,98,501 మంది పింఛన్ పొందుతున్నారని..పెన్షన్‌లు పెంచుకుంటూ పోతామని మాయ మాటలు చెప్పలేదన్నారు. అత్యవసర



పరిస్థితిలో ఊరు దాటి వెళ్ళిన వాళ్లకు మూడు నెలలు సమయం ఇచ్చామని.. ఈ విధంగా లబ్ది పొందిన వారు 11,98,501 మంది అని తెలిపారు. అర్హులకు ఎక్కడా పెన్షన్‌లను తొలగించలేదని, ప్రతీ అర్హుడికి ఈ ప్రభుత్వంలో పెన్షన్ అందుతుందని స్పష్టం చేశారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు వారికి ఫించన్ మంజూరు చేశామన్నారు. ఆదివాసి గిరిజనులకు, కల్లు గీత కార్మికులకు పెన్షన్‌లను మంజూరు చేస్తున్నామని మంత్రి కొండపల్లి చెప్పారు.పెన్షన్‌ల పంపిణీపై వైసీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మూడు వేల పెన్షన్‌ను 5 వేలు పెంచారని, ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల పెంచిన పెన్షన్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో డయాలసిస్ చేయించుకుంటున్న వారికి వయస్సుతో సంబంధం లేకుండా పెన్షన్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు.

# ఈడీ ఎంట్రీ రాజ్ కసిరెడ్డి వ్యవహారంపై ఆరా

**అమరావతి, సెప్టెంబర్ 18:** జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో రూ. 3, 500 కోట్ల మేర స్కాం జరిగిందంటూ సిట్ అధికారులు నిగ్గు తేల్చారు. ఈ కేసుకు సంబంధించిన ఇప్పటికే పలువురు నిందితులు.. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు అరెస్ట్ అయి.. బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో అరెస్ట్ అయి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సైతం బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాంటి వేళ.. ఈ మద్యం కుంభకోణంలో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంటర్ అయింది. ఆ క్రమంలో చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు గురువారం ముమ్మర దాడులు నిర్వహించారు. దాదాపు 10 బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.మరి ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ఆస్తులపై ఈడీ దృష్టి సారించినట్లు సమాచారం. మద్యం వ్యవహారంలో పొందిన ముడుపులను షెల్ కంపెనీలకు పంపిన తద్వారా నల్ల ధనాన్ని వైట్‌గా మార్చారంటూ ఇప్పటికే రాజ్




కసిరెడ్డిపై సిట్ నిగ్గు తేల్చింది.అయితే ఈ వ్యవహారానికి సంబంధించి.. సిట్ నుంచి ఈడీ సీనియర్ అధికారులు అందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మూడు రోజుల క్రితమే తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం 23 సూట్ కేసు కంపెనీలలో జరిగిన లావాదేవీలపై ఈడీ ఈ సందర్భంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అలాగే ఇప్పటి వరకు సిట్ దాఖలు చేసిన చార్జిషీట్‌లోని నిందితుల ఆస్తులు, కంపెనీలపై సైతం ఈడీ దృష్టి సారించి ంది. అదే విధంగా హైదరాబాద్‌లో సిట్ స్వాధీనం చేసుకున్న రూ. 11 కోట్ల నగదు వివరాలను సైతం ఈడీ అధికారులు అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఈ దాడుల సమయంలో ఎప్పటికప్పు డు సిట్ అధికారులతో సంప్రదిస్తూ.. తమకున్న సందేహాలను ఈడీ అధికారులు నివృత్తి చేసుకుంటున్నారని సమాచారం. కొద్దిసేటిలో తిరుపతి, హైద్రాబాద్‌లోని మరి కొన్ని కంపెనీలపై కూడా ఈ దాడులు చేసేందుకు మరిన్ని బృందాలు ఇప్పటికే ఢిల్లీ నుంచి బయలు దేరినట్లు తెలుస్తుంది. అందుకోసం ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తిరుపతిలో పలు బృందాలు ఎదురు చూస్తున్నాయి.

# తొలిసారి మండలికి నాగబాబు పవన్ దిశానిర్దేశం

**అమరావతి, సెప్టెంబర్ 18:** ప్రముఖ సినీ నటుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు శాసన మండలి సమావేశానికి తొలిసారి హాజరయ్యే ముందు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోదరుడు నాగబాబును పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పలు అంశాలపై ఎమ్మెల్సీకి డిప్యూటీ



సీఎం దిశానిర్దేశం చేశారు.అలాగే జనసేన శాసన సభపక్ష కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించారు. సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇక మొదటి సారి సభకు వచ్చిన నాగబాబుకు సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు.పెద్దల సభలో తొలిసారి అడుగుపెట్టిన నాగబాబు అక్కడ జరుగుతున్న చర్చలపై దృష్టిసారించారు. కాగా శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆందోళనతో సభ వాయిదా పడింది. యూరియా కొరతపై వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దేనిపైన అయిన చర్చకు సిద్ధంగా ఉన్నామని మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చినప్పటికీ వైసీపీ సభ్యులు వెనక్క తగ్గలేదు. వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా సభలో నినాదాలు చేశారు. దీంతో చైర్మన్ సభను కాసేపు వాయిదా వేశారు

# భక్తులకు అలర్ట్ టీటీడీ మరో కీలక నిర్ణయం

**తిరుపతి, సెప్టెంబరు18:** శ్రీవారి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి వచ్చే భక్తులకు వాహనసేవ దర్శనం కల్పిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడుతెలిపారు. వాహన సేవలు జరిగే మాడ వీధుల్లో రెండు లక్షల మందికి వాహన సేవలను ప్రత్యక్షంగా చూసేలా అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు కూడా నిరంతరాయంగా అన్నపానీ యాలు




సరఫరా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకుమాట్లాడారు బీఆర్ నాయుడు. 24న బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు దంపతులు: బీఆర్ నాయుడుశ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలకు వచ్చే ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది కలుగకుండా ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు దంపతులు ఏపీ ప్రభుత్వం తరుఫున ఈ నెల 24వ తేదీ సాయంత్రం శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ కూడా హాజరవుతారని తెలిపారు బీఆర్ నాయుడు.ఇస్రో సహాయంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నట్లు వివరించారు. ఎల్ అండ్ టీ సహాయంతో తిరుమలల్లో వాహన పార్కింగ్ ఖాళీలపై భక్తులకు సమాచారాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. భక్తులకు వాహన సేవ దర్శనమే కాకుండా మూలవిరాట్ దర్శనం కూడా సంతృప్తికరంగా జరిగేలా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. స్వామివారి సేవకుడిగా భక్తులకు సేవలు అందిస్తామని, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# ఈ నెల 30 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ , మండలి సమావేశాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. శాసనసభ సమావేశాలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా మండలి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. అంతకు ముందు ఉదయం జరిగిన బీఏసీ సమావేశం స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగింది. వర్షకాల అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30 వరకు నిర్వహించనున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ జరపాలని నిర్ణయించారు. కాగా ఈనెల 20, 21, 28 తేదీల్లో సెలవు ఉండనుందని వెల్లడించారు. సభలో చర్చించేందుకు 18 అంశాలను టీడీపీ, 9 అంశాలను బీజేపీ ప్రతిపాదించింది. ఈనెల 19న జలవనరుల అంశం, 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్-6, 26న క్వాంటం వ్యాలీ, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30న రాయలసీమ-కోస్తా-ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశంపై చర్చ చేపడుతామని స్పీకర్ వివరించారు.

# పోలీస్ కస్టడీకి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి



**విజయవాడ:** లిక్కర్ స్కాంలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ఎ4 నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ కస్టడీకి ఇచ్చేలా ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, మిథున్ రెడ్డిని 5 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలన్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని, 2 రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది ఈ మేరకు సెప్టెంబర్ 19, 20 తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మిథున్ రెడ్డిని పోలీసులు కస్టడీలో విచారించవచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి నుండి మరిన్ని వివరాలు రాబట్టేందుకు కస్టడీ కోరింది.

# బోయింగ్, హనీవెల్‌పై ఎయిర్ ఇండియా ప్రయాణికుల ఫ్యామిలీ న్యాయ పోరాటం

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ 171 విమాన ప్రమాదంలో 260 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన అందరికీ తెలిసిందే. ఈ దుర్ఘటనలో మరణించిన నలుగురు ప్రయాణికుల కుటుంబాలు అమెరికాలోని డెలావేర్ సుపీరియర్ కోర్టులో బోయింగ్, హనీవెల్ కంపెనీలపై దావా వేశాయి . ఈ కంపెనీల నిర్లక్ష్యం, లోప భూయిష్ట ఫ్యూయల్ కటాఫ్ స్విచ్ కారణంగానే ఈ విషాదం సంభవించిందని ఆరోపిస్తున్నారు. దావా వివరాలుబుధవారం దాఖలైన ఈ ఫిర్యాదు ప్రకారం, బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానంలో ఉన్న ఫ్యూయల్ కటాఫ్ స్విచ్‌ను బోయింగ్ సంస్థ ఏర్పాటు చేసింది. అయితే దాన్ని తయారు చేసిన హనీవెల్ కంపెనీ ఈ లోపానికి బాధ్యత వహించాలని ఫిర్యాదు తెలిపింది. స్విచ్‌లోని లాకింగ్ మెకానిజం సరిగ్గా పనిచేయకపోవడం, అది సులభంగా తొలగిపోయే అవకాశం ఉండటం వల్ల ఇంధన సరఫరా నిలిచిపోయింది. దీంతో టేకాఫ్ సమయంలో అవసరమైన థ్రస్ట్ లభించలేదని ఫిర్యాదుదారులు చెబుతున్నారు. చర్యలు తీసుకోలేదని..2018లో యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ బోయింగ్ విమానాల్లోని స్విచ్‌ల లాకింగ్ మెకానిజంలో సమస్య ఉందని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కంపెనీలు దాన్ని సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. థ్రస్ట్ లివర్ల వెనుక



ఈ స్విచ్‌లను ఏర్పాటు చేయడం వల్ల, కాక్‌పిట్‌లో సాధారణ కార్యకలాపాల సమయంలో స్విచ్ ఆన్ లేదా ఆఫ్ అయ్యే ప్రమాదం ఉందని వారు ఆరోపిస్తున్నారు. దావా లక్ష్యంఈ దావాలో కాంతాబెన్ ధీరూభాయ్ పఘడాల్, నావ్య చిరాగ్ పఘడాల్, కుబేర్‌భాయ్ పటేల్, బబీబెన్ పటేల్‌ల మరణాలకు నష్టపరిహారం కోరుతున్నారు. ఈ నలుగురు 229 మంది ప్రయాణికులతో పాటు మరణించారు. వారి కుటుంబ సభ్యులు భారత్ లేదా బ్రిటన్ పౌరులని తెలుస్తోంది. ఈ విమాన ప్రమాదంపై అమెరికాలో దాఖలైన మొదటి దావా ఇదేనని భావిస్తున్నారు. అయితే నష్టపరిహారం ఎంత మొత్తం అనేది స్పష్టంగా తెలియలేదు. తాత్కాలిక నివేదికభారత్, యూకే, యునైటెడ్ స్టేట్స్ అధికారులు ఈ ప్రమాదానికి కచ్చితమైన కారణాన్ని ఇంకా నిర్ధారించలేదు. భారతదేశ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో జులైలో విడుదల చేసిన తాత్కాలిక నివేదిక ప్రకారం, టేకాఫ్ సమయంలో రెండు ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు కటాఫ్ స్థానానికి మారాయి. దీనివల్ల ఇంజన్లకు ఇంధన సరఫరా ఆగిపోయింది. 10 సెకన్లలో స్విచ్‌లను మళ్లీ రన్ స్థానానికి మార్చినప్పటికీ, ఇంజన్లు సకాలంలో థ్రస్ట్‌ను తిరిగి పొందలేకపోయాయి. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో ఒక పైలట్ మరొకరిని ఫ్యూయల్ స్విచ్ గురించి అడిగిన సంభాషణ రికార్డ్ అయింది. రెండో పైలట్ దాన్ని తాను ఆపరేట్ చేయలేదని చెప్పారు. ఈ క్రమంలో లేదా సిస్టమ్ సమస్య వల్ల మారాయా అని పరిశీలిస్తోంది. ఈ దావా బోయింగ్, హనీవెల్ కంపెనీల బాధ్యతను ప్రశ్నిస్తూ, విమాన భద్రతా ప్రమాణాలపై మరోసారి చర్చను రేకెత్తిస్తోంది

# రోగివేషంలో ఆస్పత్రికి జిల్లా కలెక్టర్

## - ఆరోగ్యం బాగా లేదనగానే ఇంజక్షన్ చేసేందుకు సిద్ధమైన నర్సు




**చెన్నై:** పెరంబలూరు జిల్లా గోల్కానత్తం ప్రాథమిక కేంద్రానికి సాధారణ రోగి వేషంలో వెళ్లిన జిల్లా కలెక్టర్ మృణాళినిఅక్కడ ప్రజలకు ఏవిధంగా వైద్యం అందుతుందో పరిశీలించారు. ఇటీవల గోల్కానత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కు.ని శస్త్రచికిత్స చేయించుకున్న ఓ మహిళ.. ఆస్పత్రిలో చికిత్స సరిగ్గా లేదంటూ జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసింది. దీంతో, ఘటన జరిగిన రోజు సాయంత్రం.. సాధారణ రోగి వేషంలో కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. తనకు ఆరోగ్యం సరిగా లేదని ఆస్పత్రిలో ఉన్న నర్సుకు చెప్పగా, నర్సు ఎలాంటి పరీక్ష చేయకుండానే ఇంజక్షన్ వేసేందుకు సిద్ధమైంది. దాంతో అప్రమత్తమైన కలెక్టర్ ఇక్కడ డాక్టర్లు ఎవరూ లేరా?.. వారు రోగులను చూడరా అంటూ ప్రశ్నించారు. అప్పటికి ఆమెను కలెక్టర్‌గా గ్రహించిన నర్సు వణికిపోయింది. ఆ కేకలు విని ఆస్పత్రి సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు. డాక్టర్ గురించి ఆరా తీయగా అందరూ నీళ్లు నమిలారే తప్ప ఒక్కరు కూడా సమాధానం చెప్పలేకపోయారు. దీంతో రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ దానిని సక్రమంగా నిర్వహించడం లేదని తెలుసుకున్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నర్సుపైనా, విధులకు గైర్హాజరైన వైద్యుడిపైనా శాఖాపరమైన చర్యలకు ఆదేశించారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది.

# మంత్రులపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసహనం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రులు, అధికారులపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జీరో అవర్‌లో ఎమ్మెల్యేలు మాట్లాడితే అధికారులు, మంత్రులు ఎవరు నోట్ చేసుకోకపోవడం ఏమిటని ఆయన నిలదీశారు. మరోవేపు జీరో అవర్‌లో లేవనెత్తిన అంశాలపై తప్పనిసరిగా తమకు సమాధానం రావాలని ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. దీంతో కాసేపు అసెంబ్లీ వాతావరణం హీట్ ఎక్కింది. ఈ మేరకు మంత్రులు, అధికారులు తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే విధంగా స్పీకర్ ఆదేశించాలని ఎమ్మెల్యే బుచ్చయ్య పట్టుబట్టారు. దీనిపై వెంటనే స్పందించిన స్పీకర్, మంత్రులు వెంటనే సమాధానం చెప్పాలని ఆదేశాలు ఇచ్చారు. సభలోనే ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ జోక్యం చేసుకుని కాసేపు సమయం ఇస్తే.. తాము నోట్ చేసుకుని సమాధానం చెబుతామని సభకు హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యేలు శాంతించారు.

# జెండా స్తంభాల తొలగింపు భేష్

## - రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ప్రశంస

**చెన్నై:** జెండా స్తంభాల తొలగింపులో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మద్రాసు హైకోర్టుప్రశంసించింది. రాష్ట్రవ్యాప్తంగా రద్దీ ప్రాంతాలు, జాతీయ, రాష్ట్ర రహదారుల పక్కన, ప్రైవేటు స్థలాల్లో రాజకీయ పార్టీలు, మత, కుల సంఘాలు ఏర్పాటుచేసిన జెండా స్తంభాలు తొలగించాలని హైకోర్టు మదురై ధర్మాసనం జనవరిలో ఉత్తర్వులు జారీచేసిన విషం తెలిసిందే. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్‌పై బుధవారం న్యాయమూర్తి జస్టిస్ ఇళందిరయన్ తిరిగి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తాము చేపట్టిన చర్యలపై చెన్నై, తిరువళ్లూర్, చెంగల్పట్టు, కాంచీపురం జిల్లాల కలెక్టర్లు నేరుగా హాజరై నివేదికలను సమర్పించారు. జెండా స్తంభాల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులిచ్చేందుకు మండల, జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటుచేశామని, దీనికి సంబంధించి జీవో కూడా ఇచ్చామని



రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది రవీంద్రన్ వివరించారు. అంతేగాక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నిర్వహించే సభలు, కార్యక్రమాలకు రోడ్డు మధ్యలో ఉన్న సెంటర్ మీడియాలో జెండా స్తంభాలు ఏర్పాటుచేయరాదని,మూడు రోజుల కంటే ఎక్కువగా స్తంభాలు ఉంచరాదని కూడా నిర్దేశించామని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చర్యల్ని న్యాయమూర్తి అభినందించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పాటించాలని స్పష్టం చేశారు. అలాగే, ఈ మార్గదర్శకాలు అమలుచేయని అధికారు లపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించిన న్యాయమూర్తి.. తదుపరి విచారణ అక్టోబరు 15వ తేదీకి వాయిదావేశారు.

# అన్ని మతాలను గౌరవిస్తాను



**న్యూఢిల్లీ:** అన్ని మతాలను గౌరవిస్తానని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఖజురహో ఆలయ సమూహంలో ఉన్న విష్ణు దేవుడి విగ్రహానికి చెందిన వివాదంపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ఖజురహో ఆలయ సమూహంలో ఉన్న జవారి టెంపుల్‌లో ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహం ఉన్నది. అయితే ఆ విగ్రహాన్ని ధ్వంసం చేశారని, దాని స్థానంలో మరో విగ్రహాన్ని ప్రతిష్టించాలని సుప్రీంకోర్టులో పిల్ వేశారు. ఆ పిల్‌పై మంగళవారం వాదనలు జరిగాయి. ఆ సమయంలో చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాకేశ్ దలాల్ అనే వ్యక్తి పిటీషన్ వేశారు. మొఘల్ రాజుల కాలంలో డ్యామేజ్ అయిన విగ్రహాన్ని తొలగించి కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అయితే సీజేఐ గవాయ్ ఆ పిల్‌పై స్పందిస్తూ.. ఇది నిజమైన పిల్ అని, ఏదైనా చేయమని వెళ్లి ఆ దేవుడినే అడుగు అని, విష్ణుభగవానుడికి వీర భక్తుడిని అని చెప్పుకుంటున్నావు కదా, అయితే పూజలు, ప్రార్థనలు చేయమని సీజేఐ అన్నారు. ఆ ఆలయం పురావస్తు శాఖ ఆధీనంలో ఉందని, కొత్త విగ్రహ ప్రతిష్టాపనకు పురావాస్తుశాఖ అనుమతి అవసరమని, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నట్లు సీజేఐ తెలిపారు. ఒకవేళ నువ్వు శైవానికి వ్యతిరేకం కాదనుకుంటే, ఖజురహో ఆలయ సమూహంలోనే పెద్ద శివలింగం ఉన్నదని, అక్కడకి వెళ్లి పూజలు చేయాలని పిటీషనర్‌ను సీజేఐ గవాయ్ కోరారు. ఖజురహో ఆలయంపై తాను చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారని సీజేఐ గవాయ్ అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తానని ఆయన చెప్పారు.

# రాహుల్ ఆరోపణలు స్పందించిన బీజేపీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాహుల్ ఆరోపణలకు మాజీ కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ రాహుల్ ఆరోపణలు తోసిపుచ్చారు. ఎన్నికల్లో ఓడిపోయి.. ప్రజల చేత పదే పదే తిరస్కరించబడిన నేత రాహుల్ గాంధీ అని ఎంపీ అనురాగ్ ఠాకూర్ సెటైర్లు వేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓడిపోయిందని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)పై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ వరుసగా ఆరోపణలు చేస్తున్నారు. ఆ క్రమంలో సీఈసీపై గురువారం సైతం రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ న్యూఢిల్లీలో స్పందించారు. రాహుల్ గాంధీలో నిరాశ నిరంతరం పెరుగుతోందన్నారు. రాజకీయ ఆరోపణలను తన ఆభరణంగా రాహుల్ మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సీఈసీపై చేసిన ఆరోపణలను నిరూపించమని ప్రశ్నించమన్నప్పుడల్లా.. ఆయన వెనుదిరిగి పారిపోతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆరోపణల



నేపథ్యంలో అఫిడవిట్ ఇవ్వమని అడిగితే.. రాహుల్ వెనక్కి తగ్గుతారన్నారు. రాఫెల్, చౌకీదార్ చోర్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందంటూ రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ నిప్పులు చెరిగారు. పదే పదే తప్పుడు వాదనలు చేసి.. చివరకు క్షమాపణలు చెబుతారంటూ రాహుల్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఎండగట్టారు. ఇంతకీ ఏం జరిగిందంటే..కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి ఆరోపణలు గుప్పించారు. గురువారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో ఓట్లను తొలగించారని విమర్శించారు. నకిలీ లాగిన్లు, ఫోన్ నెంబర్లు వినియోగించి ఓటర్ ఐడీలను తొలగించారని ఆరోపించారు. ఈ ప్రక్రియ రాష్ట్రం వెలుపల నుంచి సాగిందని తెలిపారు. ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియను ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వినియోగించి చేస్తున్నారన్నారు. ఇదంతా ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వేసే వారిని లక్ష్యంగా చేసుకుని జరుగుతుందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ పై విధంగా స్పందించారు.

# విరిగిపడిన కొండచరియలు

# తృటిలో తప్పించుకున్న బీజేపీ ఎంపీ



**డెహ్రాడూన్:** కొండచరియలు విరిగిపడ్డాయి. అయితే ఆ రహదారిపై కాన్వాయ్‌లో వెళ్తున్న బీజేపీ ఎంపీ తృటిలో తప్పించుకున్నారు. ఆ రోడ్డుపై కొండచరియలు విరిగిపడిన వీడియో క్లిప్‌ను ఆయన షేర్ చేశారు. ఉత్తరాఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. గర్వాల్ బీజేపీ ఎంపీ అనిల్ బలూనీ బుధవారం చమోలి, రుద్రప్రయాగ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ఆ తర్వాత రిషికేశ్‌కు వెళ్లిన ఆయన తన కాన్వాయ్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. కాగా, దేవ్‌ప్రయాగ్ సమీపంలోని బద్రీనాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటాన్ని బీజేపీ ఎంపీ అనిల్ గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపివేశారు. వాహనం నుంచి దిగిన ఆయన మిగతా వాహనదారులను అప్రమత్తం చేశారు. ఇంతలో భారీగా కొండచరియలు ఆ రహదారిపై విరిగిపడ్డాయి. ఇది చూసి బీజేపీ ఎంపీ అనిల్ కూడా భయాందోళన చెందారు. అక్కడి నుంచి దూరంగా వెళ్లారు. తన వాహనాలను వెనక్కి మళ్లించారు. మరోవైపు బీజేపీ ఎంపీ అనిల్ బలూనీ ఈ భయానక అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. 'ఈ సంవత్సరం ఉత్తరాఖండ్‌లో సంభవించిన తీవ్రమైన వర్షాలు, కొండచరియలు విరిగిపడటం చాలా మందికి లోతైన గాయాలను మిగిల్చాయి. వాటిని నయం చేయడానికి చాలా సమయం పడుతుంది. నిన్న సాయంత్రం, విపత్తు ప్రభావిత ప్రాంతంలో కొండచరియలు విరిగిపడిన భయానక దృశ్యాన్ని మీ అందరితో పంచుకుంటున్నా' అని పేర్కొన్నారు. కాగా, ఉత్తరాఖండ్ ఎదుర్కొంటున్న తీవ్రమైన ప్రకృతి వైపరీత్యం గురించి ఇది చాలా చెబుతుందని అనిల్ బలూనీ తెలిపారు. సవాల్‌తో కూడిన పరిస్థితుల్లో రోడ్లపై పేరుకుపోయిన కొండచరియల శిథిలాలు తొలగిస్తున్న కార్మికుల అంకితభావంతో పాటు అధికారులందరినీ అభినందిస్తున్నట్లు వెల్లడించారు.

# బ్యాలెట్ పేపర్లలో మార్పులు. కీలక నిర్ణయం తీసుకున్న ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** భారత ఎన్నికల సంఘం రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు బ్యాలెట్ పేపర్ల డిజైన్‌ను మార్చింది. ఇకపై అభ్యర్థుల రంగు ఫోటోలు, స్పష్టమైన సీరియల్ నంబర్లు ఉంటాయి. ఫోటో పరిమాణం పెంచారు, ఫాంట్ సైజును పెంచి, బోల్డ్‌లో ముద్రించనున్నారు. 70 గులాబీ కాగితంపై ముద్రణ జరుగుతుంది. రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుండి బ్యాలెట్ పేపర్ల లేఅవుట్‌ను మార్చడానికి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విడుదల చేసింది. 1961 ఎన్నికల నిర్వహణ నియమాలలోని రూల్ 49 కింద నిర్దేశించిన ఈ నిబంధన ప్రకారం.. అభ్యర్థుల ఫొటోలు ఇప్పుడు కలర్‌లో ముద్రించనున్నారు. గతంలో బ్లాక్ అండ్ వైట్ ఫొటోల స్థానంలో కలర్ ఫొటోలను ముద్రించనున్నారు. ఫొటో కోసం కేటాయించిన ప్లేస్‌లో మూడొంతుల భాగాన్ని ఈ చిత్రం కవర్ చేస్తుంది. దీంతో ఓటర్లు అభ్యర్థుల ముఖాలను మరింత స్పష్టంగా చూడగలరు. అదనంగా బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థి సీరియల్ నంబర్ మరింత స్పష్టంగా ఉంటుంది. గతంలో అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు, సీరియల్ నంబర్ వంటి ప్రాథమిక వివరాలు మాత్రమే ఉండేవి, ఫొటోలు లేకపోవడం లేదా మోనోక్రోమ్‌లో ఉండటం, ఫొటో ఉన్నా.. దాని సైజ్ చాలా చిన్నగా ఉండేది. సవరించిన నిబంధనల ప్రకారం.. బ్యాలెట్లను ఓటర్లకు మరింత అనుకూలంగా మార్చడానికి, పోలింగ్ బూత్‌లలో గందరగోళాన్ని తగ్గించడానికి డిజైన్. ప్రింట్ రెండింటినీ మార్చారు. ఎన్నికల




ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, మెరుగుపరచడానికి, ఓటర్ల సౌలభ్యాన్ని పెంచడానికి ఎన్నికల సంఘం గత ఆరు నెలలుగా చేపట్టిన 28 కార్యక్రమాలపై ఈ చొరవ రూపొందించారు. కొత్తగా ఏం మారిందంటే. ఇక నుంచి బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయి. ఓటర్లకు అభ్యర్థుల ముఖాలు క్లియర్‌గా కనిపించేలా ఫొటో స్థలంలో మూడొంతుల భాగాన్ని ఫొటో ఉంటుంది. అభ్యర్థి సీరియల్ నంబర్ లేదా నోటా అంతర్జాతీయ భారతీయ సంఖ్యల రూపంలో ముద్రిస్తారు. స్పష్టత కోసం ఫాంట్ సైజు 30, బోల్డ్‌లో ఉంటుంది. ఏకరూపతను నిర్ధారించడానికి, అన్ని అభ్యర్థుల పేర్లు లేదా నోటా ఒకే ఫాంట్ రకంలో, సులభంగా చదవడానికి తగిన ఫాంట్ పరిమాణంలో ముద్రిస్తారు. బ్యాలెట్ పత్రాలను 70కాగితంపై ముద్రిస్తారు. అసెంబ్లీ ఎన్నికల కోసం, పేర్కొన్న విలువలతో కూడిన గులాబీ రంగు కాగితం ఉపయోగించనున్నారు. బీహార్‌తో ప్రారంభించి రాబోయే ఎన్నికల్లో అప్‌గ్రేడ్ చేసిన బ్యాలెట్ పత్రాలను ఉపయోగిస్తారు. ఈ మార్పులు స్పష్టతను పెంచడం ద్వారా, ఓటర్లు అభ్యర్థులను వారి చిత్రాలు, సీరియల్‌లతో విశ్వసనీయంగా సరిపోల్చగలరని నిర్ధారించడం ద్వారా ఓటరు విశ్వాసాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా






తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు.

# అనేక గ్రామాల్లో తొలగని బురద

### సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

### సవాల్‌గా మారిన పారిశుద్ధ్య నిర్వహణ



**ఏలూరు,సెప్టెంబర్18:** ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమ వుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవలి వర్షాలు వరదల కారణంగా పలుప్రాంతాలు కంపు కొడుతున్నాయి. అనేక లంకగ్రామాలు, విలీన మండలాల గ్రామాలు ఇంకా బురదలోనే ఉన్నాయి.ప్రజలు దీంతో సహవాసం చేస్తూ అవస్థలు పడుతున్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలు తున్న విషయం సుస్పష్టం. అపరిశు భ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయో గం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.



## కాకులకే ఎందుకు పిండం పెట్టాలి (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,సెప్టెంబర్18:** మహాలయంలో అంటే పితృపక్షాల సమయంలో మనం కాకులకు ఆహారం ఎందుకు పెడతాము మన పూర్వీకులు కాకులుగా మారారా అయితే ఇంతటి అల్ప పక్షిగా ఎందుకు మారారు ఏదైనా పెద్ద స్థాయిలో ఉన్న పక్షిగా ఎందుకు మారలేదు'అని భక్తుడొకరు పరమాచార్య స్వామివారిని అడిగాడు. స్వామివారు ఒకసారి చిరునవ్వి, 'తమిళంలో మనం కాకిని 'కాకా' అని పిలుస్తాము. ఇక ఏదైనా ప్రాణిని మనం అవి చేసే శబ్దాలతో పిలుస్తామా పిల్లిని 'మ్యావ్' అని, చిలుకలు కికి అంటాయి కాబట్టి వాటిని 'కికి' అని పిలుస్తామా లేదు! కాకిని దాని అరుపుతో పిలుస్తాము. అదే దాని ప్రత్యేకత. క అంటే కాపాత్తు (కాపాడు), రక్షించు అని అర్థం. కనుక నువ్వు కాకికి ఆహారం పెట్టి 'కా కా' అని పిలిస్తే, కాపాడు అని పితృదేవతలని అడిగినట్టు!విరివిగా ఉంటాయి, ఏది పడితే అది తింటాయి కాబట్టి కాకిని నువ్వు అల్పపక్షి అంటున్నావు. కాకి ఎంత గొప్పదో ఇప్పుడు చెబుతాను విను. అది బ్రహ్మముహూర్తంలో లేస్తుంది. కా కా అని అరచి నిన్ను నిద్రలేపుతుంది. ఒక్కోసారి కోళ్ళ సరిగ్గా సమయానికి లేవవు. కాని కాకి సరైన సమయానికి లేస్తుంది. అది కాకా అని అరుస్తూ నీ జపానికి సరైన సమయమైన బ్రహ్మముహూర్తంలో నిన్ను నిద్రలేపుతుంది.అది పూజకు సరైన నిర్దేశం. అంతేకాక, దానికి ఆహారం దొరికితే ఇతర కాకులను పిలుస్తుంది. ఆహారాన్ని పంచుకుని తినండి అని మనకు తెలిపే వేరే ప్రాణుల్లో కనపడని ఒక ప్రత్యేకక లక్షణం కలిగినది. మరలా సాయంత్రం నిద్రకు ఉపక్రమించే ముందు, మరలా కాకా అని అంటుంది. ఆ రోజు జరిగిన అన్ని విషయాలకు భగవంతునికి కృతజ్ఞతగా. అలాగే, కాకులు సూర్యాస్తమయం తరువాత ఏమీ తినవు. ఇది శాస్త్రములు చెప్పిన ఉత్తమమైన విషయం కూడా. ఇది ఎంతమంది పాటిస్తున్నారుకనుక నాకు తెలిసి కాకి అల్ప ప్రాణి కాదు. అది మనకు ఎంతో నేర్పుతుంది. అందుకే పితృ దేవతలు కాకి రూపంలో వస్తారు. మరొక్క విషయం.. కేవలం మహాలయం లోనే కాదు, ప్రతిరోజూ కాకికి ఆహారం పెట్టు. కాకి మనకు అద్వైతాన్ని కూడా నేర్పుతుంది.నువ్వు పెట్టిన ఆహారాన్ని చూడగానే కాకి ఎంతో సంతోషపడి ఆ ఆహారాన్ని స్వీకరిస్తుంది. అది తినడం చూడడం వల్ల నువ్వు కూడా ఆనందాన్ని పొందుతావు. కనుక ఇరువురు ఆనందంగా ఉంటారు.



# మహిళలపై అక్కృత్యాలకు చర్యలేవీ

### కఠినంగా శిక్షలు వేస్తేనే మార్పు సాధ్యం



**అమరావతి,సెప్టెంబర్18:** ఇటీవల నల్లగొండలో ఫోక్సో కోర్టులు రేపిస్టులకు జైలుశిక్షలు వేశాయి. సీవిత ఖైదు విధించాయి. అయితే ఇవన్నీ ఆలస్యంగానే అమలవుతున్నాయి. కఠిన శిక్షలు వెంటనే అమలు కావాల్సిన అసవరం ఉంది. ఎన్ని కఠిన చట్టాలను తీసుకుని వచ్చినా లైంగిక వేదింపులు, ప్రేమదాడులు ఆగడం లేదు. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాలపై ఆలోచన చేయాలి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. దీనిని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకుని రావాలి ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా క్రిమినల్ లా చట్టంలో మార్పులు తేవాలి.. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్విమ్స్ ఆధ్వర్యంలో గాజులమండ్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**-వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి**

**రేణిగుంట సెప్టెంబర్.18:** మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం రేణిగుంట మండలం, గాజులమండ్యంలోని శ్రీ సాయి గణేష్ విద్యాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో



పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సిహెచ్ఓ అన్నపూర్ణ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్యభాను, పంచాయతీ కార్యదర్శి గిరిధర్, సర్పంచ్ రమేష్, ఏఎన్ఎం సుభాషిణి, ఎంపిహెచ్ఎస్ లు అనురాధ, కామరాజు, పీహెచ్సీ సిబ్బంది,అంగన్వాడీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**యాడికి సెప్టెంబర్ 18:** మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థ వార్షిక సాధారణ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి నాఫెడ్ సంస్థ ప్రోత్సాహం అందించింది.ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, చిన్న, సన్నకారు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం చంద్రశేఖర్ రీజినల్ మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 10వేల రైతు ఉత్పత్తి సంస్థలు ఏర్పాటు చేస్తుండగా, అందులో యాడికి మండలం ఒక భాగంగా ఉండటం సంతోషకరమన్నారు.ఈ సంస్థలు రైతుల పంటలను నేరుగా కొనుగోలు చేసి, మధ్యవర్తుల అవసరం లేకుండా మద్దతు ధర



కల్పిస్తున్నాయి. తూకాల్లో పారదర్శకత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సంస్థలో 1100 రూపాయలు సభ్యత్వం తీసుకున్న రైతులకు టార్పాలిన్, స్ప్రేయర్లు, ఎరువులు, పురుగుమందులు,



విత్తనాలు వంటి వస్తువులు రాయితీ ధరలకు లభిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో,మౌలాలి,సంస్థ బోర్డు సభ్యులు, సీఈఓ సుజాత, సీసీలు సుధాకర్ రావు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పదన- హరిప్రియ ఆసుపత్రి తిరుపతి వారి సౌజన్యంతో 200 మందికి పైగా ఉచితంగా మందులు పంపిణీ- ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చడమే జీవిత పరమార్ధంగా భావిస్తున్నా -డాక్టర్ ఆదిత్య కుమార్

**ఎర్రావారిపాల్లెం సెప్టెంబర్18:** తిరుపతి హరిప్రియ ఆసుపత్రి వారి సౌజన్యంతో బోడేవాండ్లపల్లిలో జరిపిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్యంగా స్పందన లభించింది. హరిప్రియ మెగా సూపర్ స్పెషాలిటీ డాక్టర్ ఆతిధ్య కుమార్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారు. ఎర్రావారి పాలెం మండలం బోడేవాండ్లపల్లిలో ఇతర ప్రాంతాల నుంచి పలు రకాల వ్యాధిగ్రస్తులు వైద్య శిబిరానికి వచ్చి రక్త నమూనాల నుంచి పరీక్షలు నిర్వహించుకున్నారు. 200 మందికి పైగా రక్త పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజల ఆర్థిక స్తోమతలు అంతంత మాత్రంగా ఉండడం వల్ల తమ ఆరోగ్య పరిస్థితులను నిర్లక్ష్యం చేస్తున్నారని, తద్వారా దీర్ఘకాలికంగా వ్యాధితో బాధపడుతూ ఉండడం తమ మనస్సును కలచివేసింది అన్నారు.పేదోళ్ల అనారోగ్య పరిస్థితులు కు



తాను చేయూతను అందించదానికి అక్కడక్కడ మారుమూల ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నానని తెలిపారు. ఆరోగ్య రక్షణ కోసం ఎవరికి ఏ అవసరం వచ్చినా తమ హాస్పిటల్ ను సంప్రదించాల



ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఝాన్సీ రాణి, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# అనుమతి లేని ఆర్ఎంపీ చేతిలో రోగుల ప్రాణాలు....

**సినీ ప్రక్రియలో ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో శంకర్ దాదా ఎంబిబిఎస్....**

**కల్లుమడి సెప్టెంబర్ :** నగరాల కు దూరంగా ఉండే మారుమూల పల్లెటూర్లను మరియు వైద్యం అందుబాటులో లేని పల్లెటూర్లను సైతం ఆదాయ వనరులుగా మార్చుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తూ అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకొని జేబులు నింపుకుంటున్న ఆర్ఎంపి గుట్టు రట్టయింది. సింగనమల మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో సలీం భాష పేరిట ప్రథమ చికిత్స కేంద్రం నడుపుతూ అనుమతులు లేని వైద్య చికిత్సలను చేస్తూ ఆర్ ఎం పి డాక్టర్ తన పొట్ట నింపుకుంటున్నాడు. ఒక చిన్న ఇంటిని ప్రథమ చికిత్స కేంద్రంగా ఏర్పాటు చేసి ఒకే చోటే మెడికల్ షాపు మరియు ల్యాబ్ క్లినిక్ మరియు బెడ్డులు కూడా ఏర్పాటుచేసి ఇష్టం వచ్చినంత ఫీజులు వసూలు చేస్తూ, అనుమతికి మించిన మోతాదులో మందులను రోగులకు అందిస్తూ వారి ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా ఈ ఆర్ఎంపీ డాక్టర్ తన స్వలాభం కోసం ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడు. ఒక ప్రథమ చికిత్స కేంద్రం లో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి అంతకుమించి ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే దగ్గర్లోని పీహెచ్సీ కి గాని లేకుంటే ప్రభుత్వ ఆసుపత్రికి గానీ వారిని సిఫార్సు చేయాలి అలా కాకుండా సూది మందు వేయడం దగ్గర నుంచి చిన్న చిన్న



ఆపరేషన్లు కూడా తానే చేస్తూ సినీ పక్కి లో మరో శంకర్ దాదా ఎంబిబిఎస్ లాగా ఈయన వ్యవహార శైలి అర్థమవుతోంది. అంతేకాకుండా కొన్ని రకాల అనుమతి లేని మందులను ఎక్కువ మోతాదులో ఉన్న పవర్ఫుల్ మాత్రలను కూడా రోగులకు అందిస్తూ వారి ఆరోగ్యాన్ని చినింపజేసేందుకు కారణమవుతున్నా



డు. పట్టణ ప్రాంతాలలో మరియు ప్రభుత్వ ఆసుపత్రులకు దూరంగా ఉండే పల్లె ప్రజలు వైద్యం చేయించుకోవడానికి పట్టణాలకు వెళ్లలేక ఇలాంటి వారి దగ్గరకు వెళ్లి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్డిటి అనంత పేదలకు వరప్రసాదిని పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదల అభ్యున్నతికి ఆర్డిటి సేవలు పుట్టపర్తి ఎమ్మెల్యే

**అనంతపురం :** ఆర్డిటి సంస్థకు తక్షణం కేంద్రప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలని అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు ఆర్డిటి సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర అసెంబ్లీ లో పేదల పక్షాన తొలి రోజే గళం వినిపించారు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ఆమె మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఒక గొప్ప వరప్రసాదం .పేదల పాలిట కల్పవృక్షం ఈ సంస్థ. ఈ ఆర్ డి టి సంస్థ పార్టీలకు ,మతాలకు ,కులాలకు అతీతంగా పేదల సంక్షేమాభివృద్ధికి కోసం పనిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోంది. ఈ సంస్థ ద్వారా విద్యారంగంలో పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, క్రీడారంగంలో గ్రామీణ ప్రాంతాల్లోనీ నిరుపేద కుటుంబాల్లోని యువ క్రీడాకారులకు ,వైద్య రంగంలో నిరుపేదలకు మరీ ముఖ్యంగా మహిళాభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందిస్తోంది. ఈ సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల్లోని 3891 గ్రామాల్లో సుమారు 4. 50 లక్షల కుటుంబాలకు వివిధ సేవలు అందిస్తోంది. ప్రభుత్వంతో పాటు ఈ సంస్థ మినీ ప్రభుత్వం లాగా ప్రజలకు చేసిన సేవలు లక్షలాదిమంది ప్రజల అభిమానాన్ని ఈ సంస్థ చూరగొందనీ చెప్పవచ్చు. ఎస్సీ ,ఎస్టీ కాలనీలో పేదలకు ఇళ్ల నిర్మాణం ,పేద విద్యార్థుల కోసం పాఠశాలలభవనాల నిర్మాణం పేద విద్యార్థుల కు విద్యాభివృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు చెరువులు ,కుంటలు ,చెక్ డ్యాంల నిర్మాణం,రైతులకు పండతోటల



పెంపకం,తుంపర సేద్యంతో పాటు బాగా వెనుకబడిన గ్రామాల కు రహదారుల నిర్మాణాన్ని చేపట్టింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు ప్రధాన హాస్పిటల్స్ ను నిర్మాణం చేపట్టి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. ఈ ఆర్ డి టి సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టిన హాస్పిటల్ లో సుమారు 8.50 లక్షల అవుట్ పేషెంట్స్ కు సుమారు 60 వేల మంది ఇన్ పేషెంట్స్ కు నిత్యం వైద్య సేవలు ఉచితంగా వైద్యం అతి తక్కువ ధరకే మెడిసిన్స్ అందిస్తోంది. సుమారు 15 వేల మందికి సర్జరీ వైద్యం ,మరో 15వేల మంది మహిళలకు డెలివరీలు చేపట్టింది. ఈ సంస్థలో సుమారు 3వేల మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు.ఆర్డిటి సంస్థ ద్వారా క్రీడారంగంలో యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతో రాష్ట్ర ,దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది గ్రామీణ ప్రాంతపు యువ క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం వలన వీరు వివిధ రంగాలలో అత్యంత ప్రతిభను చాటి మన రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నారు. ఇటువంటి గొప్ప ఆర్డిటి సంస్థకు కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకుండా కేంద్రప్రభుత్వం ఆంక్షలు విధించింది. అయితే పేదల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా న్యాయం చేయాలనిప్రత్యేకంగా విన్నవించుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ అనుమతి వస్తే ఆర్డిటి సంస్థ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో ఉన్న ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ అసెంబ్లీ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ,రాష్ట్ర ప్రభుత్వాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

# ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా రాయచోటి మేదరి సంఘం ర్యాలీ



**రాయచోటి సెప్టెంబర్ 18 :** అన్నమయ్య జిల్లా, రాయ చోటి: ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా రాయచోటి టౌన్ మేదర వీధిలో అన్నమయ్య జిల్లా మహేంద్ర (మేదరి) సంఘం కార్యకర్తలు, స్థానిక మేదరి కులస్తులు గురువారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు (స్వామి) ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో, ప్లాస్టిక్ వస్తువులను తగ్గించి వెదురు వస్తువులను ప్రోత్సహించాలన్న పిలుపుతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్ తండ్రి మృతిపట్ల సంతాపం తెలిపిన

**వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**రామాపురం సెప్టెంబర్ 18 :** రామాపురంమండలం చిట్లూరు హరిజన వాడకు చెందిన మాజీ ఎంపిటిసి సగినాల శివశంకర్ తండ్రి వీరనాగయ్య మృతి పట్ల వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.వీరనాగయ్య దశదిన ఖర్మఖాండ సందర్భంగా గురువారం నాడు చిట్లూరు హరిజనవాడలో వారి కుటుంబ సభ్యులనుస్థానిక నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. వీరనాగయ్య చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,సర్పంచ్ రామాంజులు, మాజీ ఎంపిటిసి హరినాథ రెడ్డి, స్టేట్ యూత్ సూరం వెంకట సుబ్బారెడ్డి, నాయకులు ఆదిరెడ్డి,నారాయణరెడ్డి, శంకర్ రెడ్డి, సీతారాం, పవన్,గంగాధర్,రెడ్డెయ్య, ఓబులేసు,నాగార్జున, సాంబశివ,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ వెంకన్నకు వేడుకగా పవిత్రాల సమర్పణ





**తిరుపతి రూరల్, :** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో కొలువైన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక పవిత్రోత్సవాల్లో మూడో రోజు పవిత్రాల సమర్పణ వేడుకగా నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకం, ధూపదీప నైవేద్యాలు పూర్తిచేశారు. అనంతరం వేదపండితులు యాగశాల నుంచి పట్టు పవిత్రాలను మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ఆలయంలోకి తీసుకువెళ్లి మూలమూర్తి మెడలో సమర్పించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి, మలయప్ప స్వామిలకు, పరివార దేవతా మూర్తులకు, ధ్వజస్తంభానికి, ఆంజనేయస్వామివారికి, ఆలయం వెలుపల వున్న మహాగణపతి, మహాలక్ష్మీ అమ్మవార్లకు సమర్పించారు. పవిత్ర మాలల సమర్పణలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, ఆయన సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, మంజుల దంపతులతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం సేవను కన్నులపండువుగా నిర్వహించారు.నేడు పవిత్ర వితరణ పవిత్రోత్సవాల్లో చివరిరోజైన శుక్రవారం చతుష్టానార్చన, మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జన, స్నపనతిరుమంజనం, పవిత్రవితరణ, చక్రస్నానం సాయంత్రం వీధి ఉత్సవంతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి.

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ని తిమ్మంపల్లి కు తిరిగి పంపించిన పోలీస్ అధికారులు

**అనంతపురం :** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నా రని తెలియడంతో పెద్దారెడ్డి వల్ల బాధింప పడ్డ ప్రజలు చాలా మంది మహిళలు యువకులు తాడిపత్రి పట్టణంలోని కోర్టు ముందుర ధర్నాకు దిగడంతో పోలీసు అధికారులు ఆయనని పెద్దా రెడ్డి ని ఏ కొండాపురం నుంచి తిరిగి తిమ్మంపల్లి కు పంపించారు.



# నగరపాలకలో "స్తన్యపాన గది" ఏర్పాటుకు చర్యలు



**కర్నూలు :** కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే మహిళలు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యం లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం నగరపాలక సంస్థ దృష్టికి రావడంతో, ప్రత్యేకంగా స్తన్యపాన గది ఏర్పాటుకు కమిషనర్ పి.విశ్వనాథ్ చర్యలు చేపట్టారు. గురువారం ఆయన స్వయంగా గదిని పరిశీలించి, అవసరమైన పనులను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తల్లి పాలే శిశువుకు ప్రథమ ఔషధమని, శిశువు ఆరోగ్యానికి, మానసిక వికాసానికి తల్లి పాలకన్నా మించినది లేదన్నారు. అయితే, వివిధ పనుల కోసం నగరపాలక కార్యాలయానికి వచ్చే తల్లులు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యవంతమైన గది లేకపోవడంతో, వారు పబ్లిక్ ప్రదేశాల్లో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందని, వెంటనే ప్రత్యేక గది ఏర్పాటుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. గదిలో తల్లులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించనున్నామని, కటన్లు, స్ప్రింగ్ డోర్లు, సౌకర్యవంతమైన ఫర్నిచర్, ఫ్యాన్, సరిపడా వెలుతురు (లైటింగ్) వంటి సౌకర్యాలతో పాటు, తల్లులు ఇబ్బందిపడకుండా పూర్తిగా సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డి.ఇ.ఈ. గిరిరాజ్,

## నూతన కలెక్టర్ కలిసినజర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జే ఏ ఏ పి ) అనంతపురం జిల్లా కమిటీ





**అనంతపురం :** అనంతపురం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి నటువంటి ఓ ఆనంద్‌కు జర్నలిస్ట్ అసోసి యేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కమిటీ ( జే ఏ ఏ పి) స్వాగతం స్వాగతం చెబుతూ శాలు వ పుష్పగుష్పంతో సత్కరిం చామని వారు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు, నాగేంద్ర యాదవ్, హనుమం త్ రెడ్డి నూతనంగా రాయలసీమ జిల్లాలో ఒకటైనటువంటి అనంతపురం జిల్లాలో తొలి బాధ్యత స్వీకరించినటువంటి కలెక్టర్ కు అన్ని సహాయ సహకారాలు జర్నలిస్టు అసోసి యేషన్ తరపున అందిస్తామని తెలియ జేశాం.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ తప్పకుండా అసోసియేషన్ సహాయ సహకారాలు తీసుకుంటామని ఏదైనా సమస్య లు ఉన్నప్పటికీ సరే వారి దృష్టికి అన్ని రంగాలకు సంబంధించి తీసుకురావాలని తక్షణ మా సమస్యలను పరిష్కారం ఇచ్చే దిశగా వెళ్తానని హామీ ఇచ్చారుజర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జే ఏ ఏ పి ) స్వాగతించడం పట్ల చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యోగ రెడ్డి సభ్యులు సుధాకర్ రెడ్డి ,ఎర్రి స్వామి, చిరంజీవి పాల్గొన్నారు.


## వాహన మిత్ర గడువు పెంచాలి సిఐటియు



**తాడిపత్రి :** తాడిపత్రి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షులు ఉమా గౌడ్, కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహన మిత్ర పథకం లో అనవసరమైన షరతులు విధించడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గతంలో కేవలం లైసెన్సు, వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటే సరిపోతుండేది.ఇప్పుడు అదనంగా వాహనం ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్ కూడా తప్పనిసరి చేస్తున్నారని తెలిపారు.ఈ సర్టిఫికెట్లు పొందడానికి కనీసం నెలరోజులు సమయం పట్టడంతో పాటు దాదాపు 20,000 ఖర్చు అవుతుందని అన్నారు.మరోవైపు డీజిల్, స్పేర్ పార్ట్స్ ధరలు పెరగడంతో ఆటో కార్మికులు నడవలేని పరిస్థితిలో ఉన్నారని వివరించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వాహన మిత్ర దరఖాస్తుల గడువు పెంచడం తో పాటు కేవలం లైసెన్సు, రిజిస్టర్ నంబర్ ఉన్న వారందరికీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే అద్దె వాహనాలు నడిపే కార్మికులకు కూడా ఈ పథకం వర్తింపచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కోశాధికారి హనుమంతు రెడ్డి, నాయకులు రామ్మోహన్ పాల్గొన్నారు.

## దేవుడి సేవలో మార్కెట్ యార్డ్ చైర్మన్.





**ఏలూరు జిల్లా :** చింతలపూడి నియోజకవర్గ నూతనంగా ప్రకటించబడిన చిదరాల దుర్గా పార్వతి మధు బాబు గురువారం లింగపాలెం మండలం జనసేన ప్రధాన కార్యదర్శి లు మునికొండ వంశీ గోపి, మోదుగు అంజిబాబు మరియు గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఈరోజు రంగా పురంలో గల శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయము మరియు ఆసన్నగూడెంలో గల శివాలయం రామాలయం మరికొన్ని దేవత ఆలయాలు సందర్శించడం జరిగింది ఈ కార్యక్ర మంలో జనసేన లింగపాలెం మండల అధ్యక్షులు పంది మహేష్ బాబు, లింగపాలెం మండల రైతు సంఘం అధ్యక్షులు బొల్లిన పుల్లారావు. పోతునూరు సొసైటీ చైర్మన్ శీతల గాంధీ ,రంగా పురం సొసైటీ చైర్మన్ ఇనగంటి దినేష్ బాబు,చింతలపూడి జనసేన మండల నాయకులు లింగ పాలెం మండల నాయకులు వీర మహిళలు అభిమానులు కూటమి నాయకులు పాల్గొ న్నారు.

## దప్పు కళాకారుల డిమాండ్ల సాధనకై తాడిపత్రిలో ర్యాలీ, ధర్నా






**తాడిపత్రి, :** దప్పు కళాకారుల సంఘం డిమాండ్ల సాధన కోసం తాడిపత్రిలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కళాకారుల ప్రధాన డిమాండ్లు:పింఛన్ సౌకర్యం కింద 7,000 రూపాయలు ఇవ్వాలి.పింఛన్ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకునే అవకాశం కల్పించాలి. కళాకారులకు దప్పు, గజ్జలు ,యూనిఫాం అందించాలి. కళాకారు లకు ఇళ్ల స్థలాల కోసం 3 సెంట్లు స్థలం, 3 ఎకరాల భూమి ఇవ్వాలి.ఈ డిమాండ్ల సాధన కోసం ఎంపీడీవో ఆఫీస్ రోడ్డు నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి, అనంతరం ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. తర్వాత ఎంపీడీవో గారికి దప్పు కళాకారుల వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో:కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు దప్పు కళాకారుల మండల కార్యదర్శి శ్రీరాములుకెవిపిఎస్ పట్టణ కార్యదర్శి రామ్మోహన్.సిఐటియు పట్టణ అధ్యక్షులు ఉమా గౌడ్ సిఐటియు కోశాధికారి హనుమంత్ రెడ్డి తోపాటు అనేకమంది దప్పు కళాకారులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్ ను సన్మానించిన లక్కిరెడ్డి పల్లె మండల యాదవ్ సంఘాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అటవీ శాఖ డైరెక్టర్ యర్రగోల్ల రెడ్డెయ్య యాదవ్**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 18 :** గురువారం నాడు లక్కిరెడ్డి పల్లె మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలసిన లక్కిరెడ్డి పల్లె మండల యాదవ సంఘాల నాయకులు అనంతరం చైర్మన్ డాక్టర్ ఎస్. ఎం. డి షఫీ నాయక్ ను దృశ్యాలువతో సన్మానించి పూల బుకే అందచేశారు.

## మునోత్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం






**రేణిగుంట :**ఏర్పేడు మండలం విమానాశ్రయ సమీపంలోని పవర్ బ్యాంకులు తయారు చేసే మునోత్ పరిశ్రమలో గురువారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగి కాసేపట్లోనే విస్తృతంగా వ్యాపించాయి. మంటల తీవ్రత కారణంగా మొత్తం పరిశ్రమ అగ్నికి ఆహుతి అయింది.అదృష్టవశాత్తూ, ఆ సమయంలో పరిశ్రమలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు చేశారు. అయితే అప్పటికే మంటలు విస్తృతంగా వ్యాపించడంతో ఆస్తి నష్టం ఎక్కువగా జరిగినట్లు అంచనా. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసు అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీరామ లో మెగా రక్తదాన శిబిరం

**రక్తదానం పై అందరూ అవగాహన కలిగి ఉండాలి**



**రేణిగుంట,** :శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవ విభాగం మరియు తిరుపతికి చెందిన విజయశ్రీ బ్లడ్ సెంటర్ వారు సంయుక్తంగా గురువారం మెగా రక్తదాన శిబిరంను నిర్వహించారు. కళాశాల చైర్మన్ మన్నెం. రామిరెడ్డి మరియు వైస్-ప్రిన్సిపాల్ డా.ఎన్. వాసు జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంను ఉద్దేశించి మన్నెం. రామిరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలోకి రక్తదానం చాలా గొప్పది అని సరైన సమయంలో మనం చేసే రక్తదానం ఒకరి ప్రాణాలు కాపాడుతుందని తెలిపారు. డా.ఎన్. వాసు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు సార్లు రక్తదాన శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం. రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం. అరవింద్ కుమార్ రెడ్డి, బ్లడ్ సెంటర్ నిర్వాహకులు హరికృష్ణ, జాతీయ సేవ విభాగం కో ఆర్డినేటర్స్ జి. లక్ష్మీకాంత్, యెస్.చక్రిశ్రీధర్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం పిస్తుంది కార్యక్రమం

**జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శివ నారాయణ**





**లక్కిరెడ్డిపల్లి :**గురువారం జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శివ నారాయణ రైతు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమం అమలులో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతుల వివరాలు సకాలంలో నమోదు అయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.రైతుల పంట వివరాలు సమగ్రంగా నమోదు అయితే భవిష్యత్‌లో పంటల అంచనాలు, సబ్సిడీలు మరియు ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా రైతులకు చేరుతాయని చెప్పారు.ఏపీ సి ఎం ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్) పద్ధతిలో సాగు చేస్తున్న రైతులను ఉత్సాహపరిచారు. సహజ వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా పంటల ఉత్పాదకత పెరగడంతో పాటు ఖర్చులు తగ్గుతాయని వివరించారు.అలాగే, ప్యాడీ లైన్ సోయింగ్ (వరి వరుస విత్తనం) ప్రదర్శనను పరిశీలించారు. వరుసలుగా విత్తనం వేసిన పద్ధతితో మొక్కల మధ్య, వెలుతురు సమానంగా లభించడం వల్ల దిగుబడి పెరగడంతో పాటు నీటి వినియోగం కూడా తగ్గుతుందని రైతులకు వివరించారు.అదే విధంగా సహజ వ్యవసాయంలో ముఖ్యమైన ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని, దాని వినియోగాన్ని రైతులకు సూచించారు. జీవామృతం వలన నేలలో సూక్ష్మజీవులు పెరిగి, పంటలు ఆరోగ్యంగా ఎదిగి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన చెప్పారు.ఈ సందర్భనలో వ్యవసాయ విభాగ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతులు తమ అనుభవాలు పంచుకొని, జెడిఎ ప్రశ్నలు అడిగి వివరణలు పొందారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పద్ధతులు, సహజ వ్యవసాయం, మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన చేశారు.

## గర్భవతులకు బాలింతలకు సీజనల్ వ్యాధిపై అవగాహన సదస్సు





**యాడికి :**జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ వి దేవి మేడం గారి ఆదేశాను ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం భాగముగా ఈరోజు ఆధ్వర్యంలో కమలపాడు సచివాలయం నందు కమలపాడు గ్రామమునందు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు ఇక్కడికి వచ్చిన గర్భవతులకు బాలింతలకు డాక్టర్ పరమేశ్వర్ గారు సలహాలు సూచనలు తెలియజేసినారు మరియు వారికి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది ఎన్ సి డి ఫోర్ లో భాగంగా ఇక్కడికి వచ్చిన పేషెంట్లకు బిపి షుగరు క్యాన్సర్ రక్తహీనత టీవీ మొదలగు పరీక్షలు నిర్వహించినారు మరియు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యత గురించి కూడా వివరించడం జరిగినది అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఇక్కడికి వచ్చిన ప్రజలకు వివరించడం జరిగినది రాత్రి ఇంటి నందు దోమతెరలు కట్టుకొని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సిహెచ్ఓ జుబేదా మేడం మేల్ ఫిమేల్ సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్ శోభ కుమారి ఏఎన్ఎం జీనత్ రాజామణి ఎంఎల్ హెచ్ పి భాగ్యలక్ష్మి వరలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## సంయుక్తంగా అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించాలి

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ప్లానింగ్, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులతో బృందం**



**కర్నూలు :**నగరంలో అనధికార లేఅవుట్లను ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా ప్రజలు క్రమబద్ధీకరించుకునేలా పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ విభాగ అధికారులు, ప్లానింగ్, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో 150 కి పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటన్నింటినీ సంబంధిత ప్రజలు క్రమబద్ధీకరించు కునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ప్లానింగ్, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు సంయుక్త బృందంగా ఏర్పడి, ఆయా సచివాలయ పరిధిలో అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను త్వరితగతిన గుర్తించాలని ఆదేశించారు. అనంతరం ప్లానింగ్ కార్యదర్శులు సేకరించిన కచ్చితమైన వివరాలపై సంతకం చేసి అందించాలని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణదారులకు తుది నోటీసులు జారీ చేయాలని, ఎల్.ఆర్.ఎస్. పథకంలో నమోదు చేసుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించొద్దని హెచ్చరించారు. ఎల్.ఆర్.ఎస్. పథకానికి ఇప్పటివరకు 843 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నగరంలో ఒక్క అక్రమ నిర్మాణం కూడా మిగలకుండా ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా క్రమబద్ధీకరణ చేయాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డీసీపీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు

## వెలుగు కార్యాలయం నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ వరకు సంఘ మిత్రులు ర్యాలీ....ఏ.పి.ఎం రామ్మోహన్

**మహిళలు జీవనోపాదుల ఏర్పాటు చేసుకుని వీటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.....**



**చంద్రగిరి,** :తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండలం వెలుగు మండల సమైఖ్య ఏపి ఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో సి.సి లతో కలిసి సంఘ మిత్రులు మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా వెలుగు కార్యాలయం నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.పి. ఎం రామ్మోహన్ మాట్లాడుతూ మన డబ్బులు-మన లెక్కలు పై సంఘమిత్రులు అందరూ తమ గ్రామ సభ్యుల లోని సంఘ సభ్యు లకు ప్రతి సంఘంలోని మహిళ సంఘ సభ్యురాలుగా సంఘం నిధులు ఏ ఏ రూపాయలలో,ఎంత మొత్తంలో రుణాలు పొంద వచ్చునని తెలియజేయాలని పేర్కొన్నారు.ఎటువంటి జీవనోపాదు లు ఏర్పాటు చేసుకోవాలని,వాటి ద్వారా కుటుంబ ఆర్థిక అభి వృద్ధి చేసుకునే విధానాన్ని తెలియజేశారు. పాకాల, ఉప్పరపల్లి లలో గ్రామసభలు నిర్వహించారు.సంఘ సభ్యులు పొందే రుణా ల ద్వారా,పశువులు కొనుగోలు విధానం పైన సెప్టెంబర్ 26వ తేదీ నుండి పశువులకు జీవిత బీమా మొదలగు కార్యక్రమాలకు గురించి గ్రామసభల ద్వారా తెలియజేయాలని వెటర్నరీ డాక్టర్ వినోద్ కుమార్ చెప్పారు.కార్యక్రమంలో సి.సిలు, సంఘమిత్రులు అరుణ,నందీశ్వరి,గుణవతి,కల్పన,వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎం సి చైర్మన్ జంగాల శివరాం రాయల్ ని కలిసిన నాయకులు



**మదనపల్లి :**మదనపల్లి కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలోఏ ఎం సి వైస్ చైర్మన్ ఆంజినేయులు, డైరెక్టర్లు మున్నా నాయక్, బరినేపల్లి రవికుమార్ లు జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ని , ఏ ఎం సి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించడం జరిగింది. టమోటో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్,డైరెక్టర్లుగా ఎన్నిక అయిన సందర్భంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణయ్య వర్మ, డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,పూల నాగరాజు,రాజారెడ్డి,జనసేన పార్టీ రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,జనసేన పార్టీ నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ప్రదీప్ సింగ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోటకళ్యాణ్,టౌన్ వైస్ ప్రెసిడెంట్ పురం నగేష్, టౌన్ సెక్రటరీ జనార్ధన్ జనసేన, టీడీపీ,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ప్రజలకు చేరువుగా సంక్షేమ పథకాలు**

**మాసూలు చంద్రమోహన్ రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి**




**సింగనమల :** ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర తెలుగుయువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారి ఆదేశాల మేరకు సుపరిపాలనలో ఈరోజు సింగనమల గ్రామంలో 29వ రేషన్ షాప్ నందు ఎమ్మార్వో ఆఫీస్ కాలనీ చిన్న కాలువ వీధి లో ఇంటింటికి తిరుగుతూ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని, ఈ ప్రభుత్వం ప్రజలకు అతి చేరువగా రేషన్ ప్రజా పంపిణీ సులభతరం చేయాలని ఉద్దేశంతోనే క్యూఆర్ కోడ్ తో ఈ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించి ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వమని,ఇది మంచి ప్రభుత్వమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎన్ శంకరనారాయణ, జడేజా సచివాలయ సిబ్బంది విఆర్వో తాతయ్య స్టోర్ డీలర్ శివ యాదవ్,చర్మాస్ పాల్గొన్నారు .

# సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న ఏఎంసీ చైర్మన్ దంపతులు.




**ఏలూరు జిల్లా :** రెండవ అన్నవరం గా ప్రసిద్ధి గాంచిన భూనీలదేవి సహిత రంగాపురం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించిన చింతలపూడి ఏఎంసి చైర్మన్ దుర్గాపార్వతి మధుబాబు దంపతులు. నూతనంగా ఏఎంసి పదవికి ఎంపికైన తరువాత సత్యనారాయణ స్వామి ఆలయానికి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రెండవ కాశీగా ప్రసిద్ధి చెందిన పురాతన దేవాలయం ఆసన్నగూడెం శివాలయం లో అభిషేకాలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి దర్శనం అనంతరం రంగాపురం సర్పంచ్ ముసునూరి రాము దంపతులు. ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు ఏఎంసి చైర్మన్ దంపతులను దుశాలవాలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోరంగాపురం సర్పంచ్ ముసునూరు రాము దంపతులు సొసైటీ చైర్మన్ ఈ నుగంటి దినేష్ బాబు. బొల్లిన పుల్లారావు. లింగపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు. పంది మహేష్. లింగపాలెం మండల జనసేన నాయకులు పెద్ద ఎత్తున జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆమోదం పొందిన జంగారెడ్డిగూడెం పట్టణ మాస్టర్ ప్లాన్ ఎమ్మెల్యేరోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా :** నియోజకవర్గంలో జంగారెడ్డిగూడెం పట్టణానికి సంబంధించి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను ప్రభుత్వం ఆమోదించిందని శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు ఈ మేరకు ప్లానింగ్ డిపార్ట్మెంట్ చెందిన రీజనల్ డైరెక్టర్ శాసన సభ్యులు రేషన్ కుమార్ గారికి మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన అంశాలను అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు, కమర్షియల్ జోన్, ఇండస్ట్రియ ల్ జోన్ ,రెసిడెన్షియల్ జోన్ లతోపాటు పట్టణంలో డిటిపిసి అప్రూవల్ పొందివున్న లేఅవుట్లు, ల్యాండ్ కన్వర్షన్ పొందినట్లు లేఅవుట్లు పట్టణంలో ముఖ్య దేవాలయాలు కాలువలు విద్యాసంస్థలు పొందు పరిచినట్లు వివరించారు పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు ప్రజలతో శాసనసభ్యులు సమావేశమై మాస్టర్ ప్లాన్ ను పరిశీలించి ఆమోదం తెలిపారు ఈ మేరకు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ కే నారాయణ గారితో చర్చించిన మీదట ప్రభుత్వం ఆమోదం తెలిపింది ఈ పరిణామంతో జంగారెడ్డిగూడెం పట్టణ అభివృద్ధికి , నిధుల లభ్యతకు మార్గం సుగమం అయింది అన్నారు.దాంతో పట్టణంలోని ముఖ్య నాయకులు ప్రజలు హర్షతి రేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# మండల పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు అందరూ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**పనిలో అలసత్వం వహించవద్దు...**
**శాసన సభ్యులు రోషన్ కుమార్.**



**ఏలూరు జిల్లా:** కామవరపుకోట మండలం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశమునకు ముఖ్య అతిథి గా శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు, ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు అధికారులు మాట్లాడుతూ వారు చేస్తున్న పనులపై రిపోర్ట్ ఇవ్వడం జరిగింది ఆ తర్వాత శాసనసభ్యులు ఇకనుంచి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ కూడా పూర్తి రిపోర్ట్ తో రావాలని ఆదేశించారు అలాగే యూరియా కొరత కూడా ఎక్కడ లేదని రైతులకు సరిపడినంత లభిస్తుందని తెలియజేశారు ఏలూరు టు జంగారెడ్డిగూడెం రోడ్లు పరిస్థితి మెరుగుపడాలని త్వరలోనే రోడ్లన్నీ కూడా పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటానని ఈ విషయం లో చాలా భాద పడుతున్నాను అని తెలియజేసారు, కార్యక్రమం ముగింపు లొ 26 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 18 లక్షల 6 వేల రూపాయలు,చెక్కుల రూపంలో అందించారు, ఈ కార్యక్ర మంలో మండల వివిధ శాఖల అధికారులు, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మాజీ గూడెంలో స్వచ్ఛందల స్వర్ణాంధ్ర లో భాగంగా పరుశుద్ధ్య కార్యక్రమాలు



**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామ పంచాయితీలో గత మూడు రోజుల నుండి స్వచ్ఛంద స్వర్ణాంధ్ర పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ధర్మాజీ గూడెం పంచాయతీ లోని వీధులలో రోడ్ సైడ్ ఉన్న చెత్తను ట్రా క్టర్లపై. తరలించారు. లింగపాలెం మండలంలోని గ్రామాల్లో ఉన్న పారిశుద్ధ కార్మికులను ధర్మాజీగూడెం రప్పించారు. గ్రామంలోని చెత్త తొలగించటంలో వేగవంతం చేశారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందరి కార్యదర్శి రాజ్యలక్ష్మి పారిశుద్ధ్య సిబ్బంది సచివాలయ.సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా ఉద్యమం

**అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో**
**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**




**అనంతపురం, :** ఆర్డీటీ సంస్థ రాజకీయాలు, మతాలు, కులాలకు అతీతంగా స్వచ్ఛందం గా సేవలు అందిస్తోంది. దేశంలోనే అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటీ సేవలు ఎనలేనివి. విద్య, వైద్యం, క్రీడ రంగాలతో పాటు పేదరికం రూపుమాపేందుకు ఆర్డీటీ కృషి చేస్తోంది. ప్రభుత్వానికి సమాంతరంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కేంద్ర ప్రభుత్వ తీరుతో ఉనికి కోల్పోయే పరిస్థితికి వచ్చింది. ఆర్డీటీకి మతం బూచి చూపి దేశం నుంచి వెళ్లిపోయేలా చూస్తున్నారు. విదేశీ నిధులు రాకుండా అడ్డుకుని ఆర్డీటీ సేవలు అందించలేని పరిస్థితికి తెచ్చారు. ఆర్డీటీ మూతపడుతుందని ప్రజల్లో భయాందోళన ఉంది. ఎంతో మంది నిరుపేదలకు ఆర్డీటీ చేయూత ఇచ్చింది. మహిళా సాధికారతకు కృషి చేసింది. బత్తలపల్లి, కణేకల్లు, కళ్యాణదుర్గంలో ఆర్డీటీ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిలో ఏటా 8.50 లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయి. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఆర్డీటీ సంస్థ మార్గదర్శకంగా నిలిచింది. ఎంతో ఎఫెక్టివ్‌గా పని చేసింది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రజా సంఘాలు, దళిత సంఘాలు,రాజకీయా పార్టీలు ఆందోళన చేస్తున్నా పట్టించు కోవడం లేదు. ఆర్డీటీ సంస్థ సేవలు, ఆవశ్యకతపై ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశా. జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరాం.సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించా. అయినా ఫలితం శూన్యం. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కూడా గతంలో ఆర్డీటీతో చర్చించారు. అయినా ఫలితం లేకపోయింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలోగా ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కాకుంటే ఆర్డీటీ మూసివేసే పరిస్థితి వస్తుంది. ఆర్డీటీ విషయంలో ప్రజల్లో ఎంత ఆందోళన ఉందో ఇటీవల అనంతపురంలో జరిగిన నిరసనే నిదర్శనం.గత ఎన్నికల సమయంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ ఆర్డీటీ ప్రతినిధులను కలిసి ఆర్డీటీకి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా పట్టించుకోలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. చంద్రబాబు మద్దతు లేకపోతే ఎన్డీయే అధికారంలో ఉండదని టీడీపీ నాయకులే చెబుతున్నారు. చంద్రబాబుకు సొంత ప్రయోజనాలు తప్పితే ఆర్డీటీ విషయం పట్టడం లేదా? ,ఆర్డీటీపై లక్షలాది మంది ఆధారపడి ఉన్నారన్న విషయం ఎందుకు తెలుసుకోలేకపోతున్నారు? ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయించే విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలి, ఆర్డీటీ పరిరక్షణ కోసం గతంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య నాయకత్వం లో బైక్ ర్యాలీ, పాదయాత్రలు చేశాం. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుతో మాట్లాడి ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూడాలి. అవసరమైతే అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపండి కేంద్రం కూడా ఆర్డీటీ సేవలు గుర్తించాలని కోరుతున్నాం. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం. ప్రభుత్వాలు దిగిరాకపోతే అందరినీ కలుపుకుని ప్రజా ఉద్యమం నిర్మించి ప్రభుత్వం మెడలు వంచుతాం. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గమైనది. విద్య, వైద్యం అనేది ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వాలే నిర్వహించాలి. వైసీపీ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశాం. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో 17 మెడికల్ కళాశాలలు తెచ్చాం. ఐదు కళాశాలలను పూర్తి చేసి 2023%-%2024 విద్యా సంవత్సరంలోనే తరగతులు ప్రారంభించాం. చంద్రబాబు తన వాళ్లకు దోచిపెట్టడానికే రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అమరావతి కోసం అప్పు తెచ్చి లక్ష కోట్లు పెడుతున్నారు. రైతుల నుంచి భూములు లాక్కుంటున్నారు. రాజధాని కూడా పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేస్తారా? మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం (ఈనెల 19వ తేదీ) నిరసన తెలియజేస్తాం. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం, తాడిపత్రిలో దౌర్జన్యం చేసే జేసీ ప్రభాకర్ రెడ్డిని ఎందుకు అడ్డుకోరు? సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ని తాడిపత్రిలోకి అనుమతించాలి ప్రతి సారి అడ్డంకులు సృష్టిం చడం సరికాదు తాడిపత్రిలో శాంతి భద్రతలు కాపాడాల్సి న బాధ్యత పోలీసులపై ఉంది. ప్రభుత్వానికి సమాంత రంగా తాడిపత్రిలో మరో వ్యవస్థ పనిచేస్తోంది.కలెక్టర్లు, ఎస్పీలతో ఇటీవ ల సమీక్షలు చేసిన చంద్రబాబు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. మరి తాడిపత్రిలో ఏం జరుగుతోందో చంద్రబాబుకు తెలియదా? తాడిపత్రిలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై న్యాయపరంగా ముందుకెళ్తాం.

# పార్టీ కార్యకర్తలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం....

**డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



**రాయచోటి సెప్టెంబర్ 18 :** అండగా ఉంటుందని లిగురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి నందు రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో అన్నమయ్య జిల్లా సంబేపల్లికి చెందిన పార్టీ కార్యకర్త నాగరాజు జల్లా అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రమాద బీమా మొత్తం ను అందజేశారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం, పిఎన్ కాలనీ తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాగరాజ జల్లా పార్టీ కి ఎనలేని సేవ చేసి అకాల మరణం పొందడం పార్టీకి తీరని లోటని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి పార్టీ తరపున ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ను నాగరాజు జల్లా భార్య కృష్ణమ్మ జల్లాకు మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అందజేశారు...లి లిఈ సందర్భంగా నాగరాజు జల్లా వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో గాజులమండ్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి**



**రేణిగుంట, :** మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం రేణిగుంట మండలం, గాజులమండ్యంలోని శ్రీ సాయి గణేష్ విద్యాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వ హించినట్టు వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షల తోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సిహెచ్ఓ అన్నపూర్ణ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్యభాను, పంచాయతీ కార్యదర్శి గిరిధర్, సర్పంచ్ రమేష్, ఏఎన్ఎం సుభాషిణి, ఎంపిహెచ్ఎస్‌లు అనురాధ, కామ రాజు, పీహెచ్సీ సిబ్బంది,అంగన్వాడీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించిన ప్రజానేత, దివంగత మాజీ మంత్రి రెడ్డెప్పగారి రాజగోపాల్ రెడ్డి

**ఘనంగా 12 వ వర్ధంతి కార్యక్రమం..**
**నివాళులర్పించిన మాజీ ఎంఎల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి**




**రామాపురం సెప్టెంబర్ 18 :**దివంగత మాజీ మంత్రి రెడ్డెప్పగారి రాజగోపాల్ రెడ్డి ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రజానేత అని మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, రెడ్డెప్ప రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన 12వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు పప్పిరెడ్డి అమరనాథ్ రెడ్డి, అయోధ్యాపురం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం మండలంలోని హసనాపురం గ్రామంలోని గొల్లపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి, ఆయన ప్రజాసేవలను ప్రస్తావిస్తూ శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి పేదల కోసం అనేక సేవలందించారని, అహింసవాదిగా పేరుగాంచారన్నారు. అయిదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి వెలిగల్లు తదితర ప్రాజెక్టుల రూపకల్పనలో కీలక పాత్ర వహించారని తెలిపారు.ఈ సందర్భంగా పప్పిరెడ్డి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, జెడ్పిటీసీ మాసన వెంకట రమణ, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు నాగభూషణ్ రెడ్డి, వెంకట రెడ్డి, రామాంజులు, బాబు రెడ్డి, రఘు,మాజీ సర్పంచ్ రాజారెడ్డి, యువజన నాయకులు సూరం వెంకట సుబ్బారెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు యర్రంరెడ్డి, చలమా రెడ్డి,నాగేంద్ర రెడ్డి, రంగారెడ్డి , మాజీ డైరెక్టర్ ఆంజనేయులు,సయ్యద్ అమీర్, హాజీమ్, శివయ్య,కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి, దివ్యకుమార్ రెడ్డి,వినోద్ రెడ్డి,భార్గవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిపాలెంలో ఎస్ టి యు సభ్యత్వ నమోదు



**కుందుర్పిసెప్టెంబరు 18 :** కుందుర్పి మండల పరిధిలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలం లోని మండపరిషత్ ప్రాథమిక పాఠశాల కొలిమిపాళ్యం లో యస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ కే కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని జిల్లా రాష్ట్ర నాయకులు తెలియజేసి త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఎం టి ఎస్ ఉపాధ్యాయుల మరియు డి ఇ ఓ పూల్ లో ఉన్న హిందీ,తెలుగు లాంగ్వేజ్ పండిట్స్ బదిలీల విషయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా లో ఆగిపోయిన ఆంగ్ల పాఠశాల సహాయకుల పదోన్నతులు, పి ఆర్ సి, ఐ ఆర్ డి ఏ , పెండింగ్ లో ఉన్న ఈ ఎల్ , పిఎఫ్ , ఏపీ జి ఎల్ ఐ, బకాయిల విషయాలపై ఎస్ టి యు రాష్ట్రప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి గారితో చరవాణి లో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రేవన్న, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ హనుమంతప్ప,జిల్లా కౌన్సిలర్ జె.కృష్ణమూర్తి, గురుస్వామి, మంజునాథ పాల్గొన్నారు.

# వరుణ్ ఏ1 టీ20 ర్యాంకుల్లో భారత ఆటగాళ్ల ఆధిపత్యం



దుబాయ్: భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకుకు చేరుకున్నాడు. బుధవారం ఐసీసీ విడుదల చేసిన టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అతడు అగ్రస్థానానికి చేరుకున్నాడు. తద్వారా భారత్ నుంచి జస్‌ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్ తర్వాత ఈ ఘనత సాధించిన మూడో భారత బౌలర్‌గా నిలిచాడు. ఏడాది కాలంగా ఈ ఫార్మాట్‌లో అంచనాలకు మించి రాణిస్తున్న ఈ తమిళనాడు స్పిన్నర్.

తాజా ర్యాంకుల్లో మూడు స్థానాలు ఎగబాకి 733 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక ఈ ఫార్మాట్ ర్యాంకింగ్స్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ (884 రేటింగ్ పాయింట్లు) మొదటి స్థానాన్ని నిలబెట్టుకోగా ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా (237) నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. టీమ్ ర్యాంకింగ్స్‌లోనూ టీమ్‌ఇండియా.. 271 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. ఆసీస్, ఇంగ్లండ్, కివీస్ తదుపరి స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ క్షమాపణ చెప్పారు: పీసీబీ



: హ్యాండ్ షేక్ కాంట్రవర్సీలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వివాదానికి కేంద్రంగా ఉన్న మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ తమకు క్షమాపణ చెప్పారని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా పేర్కొంది. తమ మేనేజర్‌కు, పాక్ క్రికెట్ కెప్టెన్ సల్మాన్‌కు పైక్రాఫ్ట్ సారీ చెప్పారని వెల్లడించింది 'యాండీ పైక్రాఫ్ట్ చర్యలను పాక్ తీవ్రంగా పరిగణించింది. అయితే, నాటి ఘటనలు విచారకరమని పైక్రాఫ్ట్ తెలిపారు. క్షమాపణలు చెప్పారు. సమాచారం ఇచ్చిపుచ్చుకొనే క్రమంలో పొరపాటు జరిగిందని అన్నారు. ఈ విషయంలో ఎంక్వైరీ జరిపేందుకు ఐసీసీ సంసిద్ధత వ్యక్తం చేసింది' అని పీసీబీ పేర్కొందిఅయితే, ఈ క్షమాపణ వెనక ఓ ట్విస్ట్ ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సమాచారం ఇచ్చిపుచ్చుకోవడంలో లోపం జరిగినందుకు మాత్రమే పైక్రాఫ్ట్ క్షమాపణ చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పైక్రాఫ్ట్ తప్పు చేసినట్టు పీసీబీ మరిన్ని ఆధారాలు చూపించగలిగితేనే తాము విచారణ ప్రారంభిస్తామని ఐసీసీ చెప్పినట్టు తెలిసింది పాక్ జట్టుతో టీమిండియా క్రికెటర్లు చేయి కలిపేందుకు సుముఖంగా లేరన్న విషయాన్ని పైక్రాఫ్ట్ పాక్ జట్టుకు చేరవేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇక సెప్టెంబర్ 14 మ్యాచ్ టాస్ సమయంలో భారత్, పాక్ జట్ల కెప్టెన్లు పరస్పరం కరచాలనం చేయని విషయం తెలిసిందే. తాము సరైన నిర్ణయమే తీసుకున్నామని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల స్పష్టం చేశారు. పహల్గాం బాధితులకు సంఘీభావం తెలిపిన ఆయన.. మ్యాచ్‌లో విజయాన్ని వారికి అంకితమిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు.ఇక ఈ వివాదానికి కేంద్రంగా ఉన్న పైక్రాఫ్ట్‌ను తొలగించాలని పీసీబీ పట్టుబట్టింది. ఐసీసీకి లేఖ కూడా రాసింది. కానీ ఐసీసీకి ఇందుకు నిరాకరించినట్టు వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో పీసీబీ తాజా ప్రకటన ఆసక్తికరంగా మారింది. ఈ వివాదానికి ఇక్కడితో ముగింపు పడ్డట్టేనన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# మంధాన శతక మోత




ముల్లన్‌పూర్ (పంజాబ్): డాషింగ్ ఓపెనర్ స్మృతీ మంధాన (91 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్స్‌లతో 117) సెంచరీతోపాటు బౌలర్లు రాణించడంతో.. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీసను భారత్ 1-1తో సమం చేసింది. బుధవారం జరిగిన రెండో వన్డేలో భారత మహిళల జట్టు 102 పరుగుల తేడాతో గెలిచింది. తద్వారా 2007 తర్వాత స్వదేశంలో తొలిసారి కంగారూలపై భారత్ జయకేతనం ఎగురవేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 49.5 ఓవర్లలో 292 పరుగులకు ఆలౌటైంది. దీప్తి శర్మ (40), రిచా ఘోష్ (29), ఆలౌటైంది. దీప్తి శర్మ (40), రిచా ఘోష్ (29), ప్రతీక రావల్ (25) ఫర్వాలేదనిపించగా.. చివర్లో స్నేహ్ రాణా (24) రాణించింది. ఓపెనర్లు ప్రతీక, మంధాన తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించారు. హర్లీన్ డియోల్ (10), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (17) విఫలమయ్యారు. డార్సీ బ్రౌన్ 3 వికెట్లు పడగొట్టింది. ఛేదనలో ఆసీస్ 40.5 ఓవర్లలో 190 పరుగులకే కుప్పకూలింది. సదర్లాండ్ (45), ఎలీస్ పెర్రీ (44) టాప్ స్కోరర్లు. క్రాంతి గౌడ్ మూడు, దీప్తి రెండు వికెట్లు పడగొట్టారు. ఆసీసపై భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. మంధాన 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఇరుజట్ల మధ్య సిరీస్ మూడో, ఆఖరి మ్యాచ్ శనివారం జరగనుంది.

# ఒకే ఒక్క మ్యాచ్‌తో 3 టీమ్‌ల భవిష్యత్తు



ఆసియా కప్ 2025 గ్రూప్ స్టేజ్ చివరి దశకు చేరుకుంది.. ఇక్కడ ఉత్కంఠ చివరి మ్యాచ్ వరకు కొనసాగుతోంది. గ్రూప్ ఎ నుండి భారత్, పాకిస్తాన్ ఇప్పటికే సూపర్-4కు అర్హత సాధించగా, గ్రూప్ బిలో మాత్రం పరిస్థితి ఇంకా అనిశ్చితంగా ఉంది. రెండు సూపర్-4 స్థానాల కోసం శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు హోరాహోరీగా పోటీ పడుతున్నాయి. ఈరోజు జరగనున్న శ్రీలంకఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్ ఫలితం ఈ మూడు జట్ల భవితవ్యాన్ని నిర్ణయించనుంది. ఇది కేవలం ఒక మ్యాచ్ కాదు, మూడు జట్లకు సంబంధించిన క్వాలిఫైయర్ మ్యాచ్ అని చెప్పవచ్చు.ప్రస్తుతం పాయింట్ల పట్టిక చూస్తే, గ్రూప్ బిలో శ్రీలంక రెండు మ్యాచ్‌లలో రెండు గెలిచి, 4 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ మూడు మ్యాచ్‌లలో రెండు గెలిచి, 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ రెండు మ్యాచ్‌లలో ఒక విజయం సాధించి, 2 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. ఇక్కడ ప్రధానంగా గమనించాల్సింది నెట్ రన్ రేట్. ఆఫ్ఘనిస్తాన్ నెట్ రన్ రేట్ (o2.150) శ్రీలంక (o1.546) కంటే కూడా మెరుగ్గా ఉంది. ఇది ఆ జట్టుకు ఒక పెద్ద బలం.శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్‌పైనే అన్ని జట్ల ఆశలు ఆధారపడి ఉన్నాయి. ఒకవేళ శ్రీలంక గెలిస్తే, ఆ జట్టు 6 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచి సూపర్-4కు అర్హత సాధిస్తుంది. నెట్ కూడా సూపర్-4కు చేరుకుంటు ంది. అందుకే బంగ్లాదేశ్ అభిమానులు శ్రీలంక గెలవాలని కోరుకుంటు న్నారు. మరోవైపు, ఒకవేళ ఆఫ్ఘనిస్తాన్ గెలిస్తే, ఆఫ్ఘనిస్తాన్ శ్రీలంక పాయింట్లు 4గా సమానమవుతాయి. కానీ, ఆఫ్ఘనిస్తాన్ అత్యధిక నెట్ రన్ రేట్ కలిగి ఉన్నందున, అది మొదటి స్థానంలో నిలిచి సూపర్-4కు చేరుకుంటుంది. శ్రీలంక నెట్ రన్ రేట్ బంగ్లాదేశ్ కంటే మెరుగ్గా ఉన్నందున, శ్రీలంక ఓడిపోయినా కూడా సూపర్-4కు చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఈ పరిస్థితి చూస్తే బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లకు ఈ తేడాతో గెలిచి, నెట్ రన్ రేట్‌లో శ్రీలంకను వెనక్కి నెట్టాలని చూస్తుంది. బంగ్లాదేశ్ మాత్రం తమ అర్హత కోసం శ్రీలంక విజయంపై ఆధారపడాల్సి వస్తుంది. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్ ఈరోజు అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌ను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష

# మూడో రోజు కూడా దుమ్మురేపిన స్టాక్ మార్కెట్ లాభాల జోరు




భారత స్టాక్ మార్కెట్ వరుసగా మూడో రోజూ (సెప్టెంబర్ 18, 2025న) లాభాలతో దూసుకెళ్లింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%-%4.25 శాతం తీసుకొచ్చిన నేపథ్యంలో ఈ ఉత్సాహం కనిపించింది. ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ మరో రెండు రేటు కోతల సూచనలు ఇవ్వడం, 2026 వరకు ఈ ధోరణి కొనసాగవచ్చని చెప్పడం మార్కెట్‌కు సానుకూల సంకేతాలను పంపింది ఇండియా విక్స్‌ఉదయం వేళలో సెన్సెక్స్ 260.21 పాయింట్లు, అంటే 0.31 శాతం, ఎగసి 82,953.92 స్థాయికి చేరుకుంది. నిఫ్టీ కూడా 72.90 పాయింట్లు, అంటే 0.29 శాతం, పెరిగి 25,403.15కు చేరింది. దీంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో 1,656 షేర్లు లాభపడగా, 979 షేర్లు నష్టపోయాయి, 156 షేర్లు స్థిరంగా ఉన్నాయి. ఇండియా సూచీ మరో రెండు శాతం తగ్గి, మార్కెట్ అస్థిరత తగ్గుముఖం పట్టినట్లు సూచించింది.టెక్ షేర్లు స్టార్ పెర్ఫార్మర్లునిఫ్టీ ఐటీ సూచీ అద్భుత ప్రదర్శనతో ముందంజలో నిలిచింది. అమెరికా రేటు కోతలు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని, ఇది భారత ఐటీ ఎగుమతి సంస్థలకు శుభవార్త అని నిపుణులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్టెక్, విప్రో, మైండ్‌ట్రీ వంటి దిగ్గజ ఐటీ షేర్లు ఉదయం ట్రేడింగ్‌లో 2 శాతం వరకు లాభపడ్డాయి.ఫైనాన్షియల్, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాలు కూడా ఈ ఉత్సాహంలో భాగమయ్యాయి. అయితే, మెటల్, బ్యాంక్ షేర్లు మాత్రం వెనుకబడ్డాయి. హిందుస్థాన్ జింక్, హిందాల్కో, వంటి సంస్థల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.టెక్నికల్ విశ్లేషణ ఏం చెబుతోంది?ఈ క్రమంలో మార్కెట్ 25,400%-%25,600 రేంజ్ దిశగా కదిలే అవకాశం ఉందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కి చెందిన ఆనంద్ జేమ్స్ అన్నారు. మార్కెట్‌కి పటిష్టమైన సపోర్ట్ 25,280 వద్ద ఉందన్నారు. అయితే, 25,200కు దిగితే మాత్రం 24,800 వరకు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మొత్తం మీద మార్కెట్‌కు ప్రస్తుతం విదేశీ సంకేతాలు సపోర్టుగా నిలుస్తున్నాయి.నోట్: స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయాలని ఆంధ్రజ్యోతి సూచించదు. మాత్రమే అందిస్తుంది.

# కొత్త జీఎస్‌టీ రేట్లతో కస్టమర్లకు వల




న్యూఢిల్లీ: వచ్చే సోమవారం నుంచి అమలులోకి రానున్న జీఎసటీ రేట్ల తగ్గింపును ముందుగానే వర్తింపచేస్తూ ఎయిర్ కండిషనర్ తయారీదారులు, డీలర్లు కస్టమర్ల నుంచి ముందస్తు బుకింగ్‌లు స్వీకరిస్తున్నారు. జీఎసటీ రేట్ల తగ్గింపు ప్రభావంతో ఏసీలకు డిమాండు గణనీయంగా పెరుగుతుందన్న అంచనాతో వారు ఈ చర్య తీసుకున్నారు. తాము 10% జీఎసటీ తగ్గింపు ప్రయోజనం మొత్తాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నామని, మోడల్‌ను బట్టి ఒక్కో ఏసీపై కస్టమర్‌కు రూ.4,000 వరకు ధర తగ్గుతుందని రూమ్ ఎయిర్ కండిషనర్ తయారీదారులు చెప్పారు. ప్రస్తుతం ఏసీలపై 28% జీఎసటీ విధిస్తుండగా కొత్త విధానం కింద దాన్ని 18 శాతానికి తగ్గించారు. బ్లూస్టార్, హాయర్ వంటి కంపెనీలు ఇప్పటికే ప్రీ బుకింగ్ ప్రారంభించాయి. వేసవి తీవ్రత అధికంగా ఉన్న సమయంలో అకాల వర్షాల కారణంగా జూన్ త్రైమాసికంలో ఏసీల డిమాండు గణనీయంగా తగ్గింది.అంతేకాకుండా కస్టమర్లను ఆకర్షించేందుకు ఏసీ తయారీదారులు ఈజీ ఫైనాన్సింగ్, ఉచిత ఇన్‌స్టలేషన్, గ్యాస్ చార్జింగ్‌తో ఎక్స్‌టెండెడ్ వారెంటీ, జీరో కాస్ట్ ఈఎంఐ సదుపాయాలను తిరిగి ప్రారంభించాయి. ప్రీ బుకింగ్‌కు స్పందన బాగుందని, కొత్త జీఎసటీ రేట్లు అమలులోకి వచ్చే రోజు అంటే 22వ తేదీన వారికి బిల్లు జారీ చేయనున్నట్లు బ్లూస్టార్ ఎండీ త్యాగరాజన్ చెప్పారు.టీవీలకు పెరగనున్న డిమాండ్జీఎసటీ రేట్ల తగ్గింపుతో ఈ దీపావళి సీజన్‌లో తాము అమ్మకాల్లో రెండంకెల వృద్ధిని ఆశిస్తున్నట్లు ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ ప్రకటించారు. టీవీల ధరలు సగటున 7.5-8 శాతం తగ్గుతాయని ఆయన తెలిపారు. ప్రీమియం సెగ్మెంట్లో ఉన్న సోనీ కంపెనీ మోడల్‌ని బట్టి టీవీల ధర రూ.8,000-70,000 మధ్యలో తగ్గనున్నట్టు తెలిపింది.జీఎసటీ ప్రయోజనాన్ని కస్టమర్లకు బదిలీ చేస్తూ అపోలో టైర్స్ తమ టైర్ల ధరను రూ.300-2000 మధ్యలో తగ్గించినట్టు ప్రకటించింది. ప్రయాణికుల వాహన టైర్లయితే రూ.300-1500 మధ్యలో తగ్గాయని, ట్రక్కు/బస్సు రేడియల్ టైర్ల ధర రూ.2000 వరకు తగ్గించినట్టు తెలిపింది.

# మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు



బంగారం, వెండి కొనాలని చూస్తున్నవారికి మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. సెప్టెంబర్ 18, 2025న ఉదయం 6 గంటల సమయంలో, గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,700కి చేరింది. 22 క్యారెట్ పసిడి 10 గ్రాములకు రూ.1,02,390గా ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే, ఇవి మళ్లీ పెరిగాయి. వెండి ధరల్లో కూడా మార్పులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్, కేరళలో కేజీ వెండి రూ. 800 పెరిగి, రూ.1,44,900కి చేరింది.దేశంలోని ప్రధాన నగరాల్లో ధరలుదేశవ్యాప్తంగా బంగారం ధరలు చూస్తే, ప్రధాన నగరాల్లో కొంచెం వ్యత్యాసాలు ఉన్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,11,850గా ఉంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కేరళ, పూణేలో రూ.1,11,700. చెన్నైలో మాత్రం కాస్త ఎక్కువగా రూ.1,12,030గా కలదు. వడోదరాలో రూ.1,11,730, అహ్మదాబాద్‌లో రూ.1,11,750. 22 క్యారెట్ ధరలు ఢిల్లీలో రూ.1,02,540, ముంబైలో రూ.1,02,390, చెన్నైలో రూ.1,02,690గా ఉన్నాయి.వెండి రేట్లు ఇలాఇదే సమయంలో వెండి ధరలు పైపైకి చేరాయి. హైదరాబాద్, కేరళ, చెన్నైలో కేజీకి రూ.1,41,900. కానీ ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణే, వడోదరా, అహ్మదాబాద్‌లో రూ.1,31,900. బెంగళూరులో రూ.1,37,300గా ఉంది. హైదరాబాద్, కేరళలో పెరుగుదల కనిపిస్తోంది. ఇది స్థానిక డిమాండ్, ట్యాక్స్‌లు, రవాణా ఖర్చుల వల్ల జరిగే మార్పులని నిపుణులు చెబుతున్నారు. పారిశ్రామిక డిమాండ్ కారణంగా వెండి ధరలు బంగారంతో పోలిస్తే ఎక్కువ హెచ్చుతగ్గులకు గురవుతున్నాయి.ఎందుకు ఈ మార్పులుమార్కెట్‌లో బంగారం ధరలు అమెరికా ఫెడరల్ రిజర్వ్ (ఫెడ్) వడ్డీ రేట్లు తగ్గించే అంచనాల వల్ల ప్రభావితమవుతున్నాయి. సెప్టెంబర్ 2025లో ఫెడ్ 25 బేసిస్ పాయింట్లు కట్ చేస్తుందని భావిస్తున్నారు. ఇది డాలర్ విలువను తగ్గించి, బంగారాన్ని ఆకర్షణీయంగా మారుస్తుంది. అమెరికాలో ఉద్యోగాల డేటా బలహీనంగా ఉండటం, జియోపాలిటికల్ టెన్షన్లు, రూపాయి క్షీణత వల్ల బంగారం ధరలు ఎక్కువగా పెరిగాయి. కానీ ఇప్పుడు స్వల్ప కరెక్షన్ జరుగుతోంది.

# ఆర్ఎస్ బ్రదర్స్‌లో ప్రత్యేక పండుగ ఆఫర్లు




హైదరాబాద్: రిటైల్ షాపింగ్‌లో తనదైన ముద్ర వేసుకున్న ఆర్ఎస్ బ్రదర్స్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని 'దసరా బ్లాక్‌బస్టర్ స్పాట్ గిఫ్ట్స్' పేరుతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.2 వేల విలువ చేసే ప్రతీ కొనుగోలుపై విశేషమైన కానుకలు అందిస్తున్నది.కొద్ది రోజులు మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద రూ.4,495 విలువైన స్వర్ణ పట్టుచీరను కొనుగోలు చేసిన వారికి రూ.45 లకే మరో చీరను కానుకగా అందిస్తున్నది. అలాగే రూ.4,995 విలువైన పట్టు చీరను కొన్నవారికి మిక్సీగ్రైండర్‌ను ఉచితంగా ఆఫర్ చేస్తున్నది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# భుజంపై స్పెషల్ టాటూతో త్రిష

సినిమా ఇండస్ట్రీలో అతి సుదీర్ఘ కాలం పాటు హీరోయిన్ గా కెరీర్ కొనసాగిస్తోన్న వారిలో త్రిష కూడా ఒకరు. అప్పుడెప్పుడో 2002లో నీ మనసు నాకు తెలుసు సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయమైంది అందాల తార. రెండు దశాబ్దాలకు పైగా సినిమాల్లో ఉంటోన్న త్రిష వయసు ప్రస్తుతం సుమారు 40 ఏళ్లకు పైగానే. అయినా ఈ ముద్దుగుమ్మ అందం ఏ మాత్రం తగ్గడం లేదు. ఎవర్ గ్రీన్ బ్యూటీ ట్యాగ్ తో కుర్ర హీరోయిన్లకు పోటీ నిస్తోంది అందాల తార.రెండు దశాబ్దాలకు పైగా సినిమాల్లో ఉంటోన్న త్రిష వయసు ప్రస్తుతం సుమారు 40 ఏళ్లకు పైగానే. అయినా ఈ ముద్దుగుమ్మ అందం ఏ మాత్రం తగ్గడం లేదు. ఎవర్ గ్రీన్ బ్యూటీ ట్యాగ్ తో కుర్ర హీరోయిన్లకు పోటీ నిస్తోంది అందాల తార. సినిమాలతో పాటు త్రిషకు టాటూలంటే బాగా ఆసక్తి. అందుకే తన ఒంటిపై వివిధ రకాల గుర్తులతో పచ్చబొట్లు ఉంటాయి. తాజాగా ఓ ఈవెంట్ కు హాజరైన త్రిష కెమెరాలకు పోజులిచ్చింది. అందులో ఆమె భుజంపై ఉన్న టాటూ బాగా హైలెట్ అయ్యింది.సినిమాలతో పాటు త్రిషకు టాటూలంటే బాగా ఆసక్తి. అందుకే తన ఒంటిపై వివిధ రకాల గుర్తులతో పచ్చబొట్లు ఉంటాయి. తాజాగా ఓ ఈవెంట్ కు హాజరైన త్రిష కెమెరాలకు పోజులిచ్చింది. అందులో ఆమె భుజంపై ఉన్న టాటూ బాగా హైలెట్ అయ్యింది. ఇంతకీ త్రిష భుజంపై ఉన్న టాటూను చూశారా? కెమెరా! సినిమాల కోసం కెమెరా ముందుకు వచ్చిన త్రిష... ఆ కెమెరానే భుజంపై టాటూగా వేయించుకుంది. ఈ ఈవెంట్ లో త్రిష ధరించిన డ్రెస్ ఆమె బాడీ అంతటిని కవర్ చేసింది ఒక్క టాటూను తప్పఇంతకీ త్రిష భుజంపై ఉన్న టాటూను చూశారా? కెమెరా! సినిమాల కోసం కెమెరా ముందుకు వచ్చిన త్రిష... ఆ కెమెరానే భుజంపై టాటూగా వేయించుకుంది. ఈ ఈవెంట్ లో త్రిష ధరించిన డ్రెస్ ఆమె బాడీ అంతటిని కవర్ చేసింది ఒక్క టాటూను తప్ప ప్రస్తుతం త్రిష టాటూకు సంబంధించిన ఫొటోలు నెట్టింట బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజనలు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ప్రస్తుతం త్రిష టాటూకు సంబంధించిన ఫొటోలు నెట్టింట బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజనలు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే థగ్ లైఫ్ సినిమాలో కనిపించింది త్రిష. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో పలు సినిమాలు, వెబ్ సిరీస్ లు ఉన్నాయి. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే థగ్ లైఫ్ సినిమాలో కనిపించింది త్రిష. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో పలు సినిమాలు, వెబ్ సిరీస్ లు ఉన్నాయి.



# దర్శకుడు రాంగోపాల్ వర్మపై కేసు

హైదరాబాద్: ప్రముఖ దర్శకుడు, వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే రాంగోపాల్‌పై మరో కేసు నమోదయింది. రిటైర్డ్ ఐపీఎస్ అంజనా సిన్హా ఫిర్యాదుతో ఆయనపై రాయదుర్గం పోలీసులు కేసు ఫైల్‌చేశారు. 2022లో 'దహనం' అనే వెబ్‌సిరీస్‌ను ఆర్జీవీ నిర్మాతగా తెరకెక్కించారు. అదేఏడాది ఏప్రిల్ 14న ఆ సినిమా విడుదలైంది. ఫ్యూడలిస్టులు, మావోయిస్టుల మధ్య జరిగే పోరాటాన్ని ఆధారంగా చేసుకుని ఆర్జీవీ నిర్మాణ సారధ్యంలో డైరెక్టర్ అగస్త్య మంజు దీనిని రూపొందించారు. ఓ కమ్యూనిస్టు నేతను ఏ విధంగా హత్య చేశారు, తన తండ్రి మరణానికి ఆయన కొడుకు ఏవిధంగా ప్రతీకారం తీర్చుకున్నాడని ఇందులో చూపించారు. ఈ సినిమాను రిటైర్డ్ ఐపీఎస్ అధికారి చెప్పిన వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందించినట్లు ఆర్జీవీ వెల్లడించారు.అయితే అదంతా నిజం కాదని, తాను ఎవరితోనూ వాస్తవ ఘటనలంటూ చెప్పలేదని పేర్కొంటూ అంజనా సిన్హా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన వ్యక్తిగత గుర్తింపును దుర్వినియోగం చేశారని అందులో పేర్కొన్నారు. అనుమతి లేకుండా తన పేరును ఉపయోగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# కల్కి సీక్వెల్ నుంచి దీపికా అవుట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన సినిమాలు వరుసగా బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. ఇక ప్రభాస్ కెరీర్ లో బిగెస్ట్ హిట్ మూవీస్ లో కల్కి సినిమా ఒకటి. కల్కి సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రెబల్ స్టార్ ప్రభాస్ కల్కి సినిమాతో మరోసారి వెయ్యికోట్ల క్లబ్ లోకి చేరిపోయారు. బాహుబలి సినిమా తర్వాత కల్కి ఆ రికార్డ్ ను సొంతం చేసుకుంది. ఈ సినిమాకు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. మహాభారత నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో చాలా మంది నటీనటులు ఉన్నారు. టాలీవుడ్ హీరోలు, హీరోయిన్స్ తో పాటు పలువురు దర్శకులు కూడా ఈ సినిమాలో నటించారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్, ఆర్జీవీ, రాజమౌళి, అవసరాల శ్రీనివాస్ ఇలా చాలా మంది ఈ సినిమాలో కనిపించారు.మనుషుల్నిపీక్కుతిండం ఏంట్రా బాబు..! ఒకే సినిమాలో ఆరు స్టోరీలు.. దైర్యమున్నోళ్లే చూడండి అలాగే శోభన, రాజేంద్ర ప్రసాద్, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ ఈ సినిమాలో కీలకపాత్రల్లో కనిపించారు. ఈ సినిమాను పలు పార్ట్స్‌గా తెరకెక్కించనున్నారు దర్శకుడు నాగ్ అశ్విన్. అలాగే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ అందాల భామ దీపికా పదుకొనె హీరోయిన్ గా నటించింది. అయితే తాజాగా కల్కి సినిమా మేకర్స్ ఓ షాకింగ్ అప్డేట్ ఇచ్చారు. కల్కి సీక్వెల్ లో దీపికా నటించడం లేదు అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు.అందంలో అప్సరస.. అదృష్టం మాత్రమే కలిసి రాలేదు.చిన్న సినిమా అనుకున్నారు.. కట్ చేస్తే రూ. 400కోట్ల కలెక్షన్స్ఆరుగురు పిల్లల తండ్రితో ఎఫైర్.. పెళ్లి కాకుండా ఇద్దరు పిల్లలకు తల్లైంది.. ఆమె కూతురు కూడా స్టార్ హీరోయిన్ఈ మేరకు వైజయంతీ మూవీస్ ఓ ట్వీట్ ను షేర్ చేశారు. "ఇది మా అధికారిక ప్రకటన దీపికా పదుకొనె .. రానున్న కల్కి సీక్వెల్‌లో భాగం కాదు. దీని పై చర్చించిన తర్వాత.. ఈ నిర్ణయం తీసుకున్నాం.. ఆమె కమిట్మెంట్స్ ( రోజుకు ఎనిమిదిగంటలే పని చేస్తా) ఈ సినిమాకు సరిపోవు. దాంతో ఆమెను కొనసాగించలేకపోతున్నాం" అని ట్వీట్ చేశారు. గతంలో సందీప్ రెడ్డి వంగ ప్రభాస్ నటించిన స్పిరిట్ సినిమా కోసం దీపికను సంప్రదించినప్పుడు ఆమె చెప్పిన రూల్స్, పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను వద్దు అనుకున్నాడు. పెద్ద రచ్చే జరిగింది. ఇక ఇప్పుడు కల్కి సినిమా సీక్వెల్ నుంచి దీపికను తప్పిస్తూ కల్కి టీమ్ షాకింగ్ అనౌన్స్ మెంట్ చేసింది.



# లిటిల్ హార్ట్స్ అంత గొప్ప సినిమా కాదు

టాలీవుడ్ లో యంగ్ హీరోలు వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. కొత్త హీరోలు, నట వారసులు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు.. అయితే మొన్నామధ్య ఓ యంగ్ హీరో పేరు తెగ వినిపించింది. అతని పేరు చంద్రహాస్.. ఈ పేరు చెప్తే పెద్దగా గుర్తుపట్టకపోవొచ్చు కానీ యాటిట్యూడ్ స్టార్ అంటే టక్కున గుర్తుపట్టేస్తారు. ప్రముఖ టెలివిజన్ నటుడు ప్రభాకర్ కొడుకు చంద్రహాస్. ప్రభాకర్ చాలా సీరియల్స్‌లో నటించి ప్రేక్షకులను మెప్పించాడు. అలాగే పలు సినిమాల్లోనూ నటించారు ప్రభాకర్. ఇప్పుడు ఆయన కొడుకు చంద్రహాస్ ఇప్పుడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. అతను ముందు సోషల్ మీడియాలో యాటిట్యూడ్ స్టార్ గా పాపులర్ అయ్యాడు. మొన్నామధ్య రామ్ నగర్ బన్నీ అనే సినిమా చేశాడు. కానీ ఈ సినిమా బాసఫీస్ దగ్గర అంతగా ప్రభావం చూపలేకపోయింది.మనుషుల్నిపీక్కుతిండం ఏంట్రా బాబు..! ఒకే సినిమాలో ఆరు స్టోరీలు.. దైర్యమున్నోళ్లే చూడండిఇక ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాకు కాయిన్ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా టీమ్ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రయాన్ మాట్లాడుతూ .. యాటిట్యూడ్ స్టార్ అనే ట్యాగ్ నేను తీసేయల్లన్నా అది పోదు.. నాకు ఆ ట్యాగ్ ప్లస్ అయ్యింది అని చెప్పాడు. అలాగే లిటిల్ హార్ట్స్ సినిమా గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు షాకింగ్ కామెంట్స్ చేశాడు చంద్రహాస్.ఆరుగురు పిల్లల తండ్రితో ఎఫైర్.. పెళ్లి కాకుండా ఇద్దరు పిల్లలకు తల్లైంది.. ఆమె కూతురు కూడా స్టార్ హీరోయిన్లిటిల్ హార్ట్స్ అనే సినిమా అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్.. కామెడీ అనేదాన్ని నేను అప్పటికప్పుడు నవ్వి అలా వదిలేస్తా.. ఆ సినిమా నాకు తెలిసి అంత గొప్ప సినిమా కాదు. కానీ నేను ఎంజాయ్ చేశా.. చెప్పుకొచ్చాడు. చంద్రహాస్ చేసిన ఈ కామెంట్స్ పై నెటిజన్స్ రాకరకాలుగా స్పందిస్తున్నారు. ఒక యూట్యూబర్ ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా వచ్చి సినిమా చేసి హిట్ అందుకున్నాడు. పెద్ద పెద్ద స్టార్స్ కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపిస్తున్నారు అలాంటి సినిమా పై చంద్రహాస్ ఇలాంటి కామెంట్స్ చేయడం పై కొంతమంది ఫైర్ అవుతున్నారు.




# ఆ స్టార్ హీరో మీద మనసుపడితే

తెలుగు సినిమాల్లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్లుగా వెలిగిన తారలు చాలా మంది ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్స్ అయినవారి గురించి అసలు చెప్పక్కర్లేదు. రీసెంట్ డేస్ లో యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్నారు. కొంతమంది సీనియర్ హీరోయిన్స్ సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తున్నారు. కానీ ఈ సీనియర్ నటి సినిమాలకు దూరం అయ్యారు. ఒకానొక సమయంలో తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఎన్నో చిత్రాల్లో నటించి ఓ వెలుగు వెలుగు వెలిగింది. కానీ పెళ్లి తర్వాత అటు ఇండస్ట్రీకి పూర్తిగా దూరంగా ఉంటుంది. ఆమె మరెవరో కాదు మహేశ్వరి. ఈ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే. కానీ 'పెళ్లి', 'గులాబీ' సినిమాల పేరు చెబితే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు.మనుషుల్నిపీక్కుతిండం ఏంట్రా బాబు..! ఒకే సినిమాలో ఆరు స్టోరీలు.. దైర్యమున్నోళ్లే చూడండి 1995లో అమ్మాయి కాపురం సినిమాతో తెలుగు తెరకు పరియమైంది ఈ క్యూట్ హీరోయిన్. ఆ తర్వాత జెడీ చక్రవర్తి నటించిన గులాబీ సినిమాలో మరోసారి కనిపించింది. ఈ మూవీ అప్పట్లో సూపర్ హిట్ అయ్యింది. దీంతో మహేశ్వరికి ఫుల్ ఫాలోయింగ్ వచ్చేసింది. అప్పట్లో ఆమె నటనకు.. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ యూత్ లో యమ ఫాలోయింగ్ ఉండేది. తెలుగులో దెయ్యం, మృగం, జాబిలమ్మ పెళ్లి చిత్రాల్లో నటించి అలరించింది. కానీ ఆ తర్వాత వడ్డే నవీన్ నటించిన పెళ్లి సినిమాతో మరో హిట్ ఖాతాలో వేసుకుంది మహేశ్వరి.సినిమాలో మరోసారి కనిపించింది. ఈ మూవీ ప్రియరాగాలు, వీరుడు, నవ్వులాట, నీకోసం సినిమాల్లో కనిపించనుంది. 2003 నుంచి 2014లో తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. మహేశ్వరి చివరిసారిగా తిరుమల తిరుపతి వెంకటేశా సినిమాలో కనిపించింది. ఆ తర్వాత సినిమాల నుంచి దూరమయ్యింది. ఇటీవల ఆమె జగపతిబాబు హోస్ట్ గా వ్యవహరిస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా అనే ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ షోలో ఆమె మాట్లాడుతూ ఆసక్తిగా కామెంట్స్ చేసింది. తనకు తమిళ నటుడు అజిత్ అంటే చాలా ఇష్టమని.. ఆయనతో కలిసి నటించాను .. అజిత్ పై మనసు పడ్డాను. ఆయన నా క్రష్.. అజిత్ కు ఆ విషయం చెప్పే లోగా సినిమా షూటింగ్ చివరి రోజు.. నా దగ్గరకు వచ్చి.. నీ వర్క్ నాకు బాగా నచ్చింది. నీకు ఫ్యూచర్ లో ఎలాంటి హెల్ప్ కావాలన్న నన్ను అడుగు.. నువ్వు నాకు చెల్లిలాంటిదానివి అన్నారు. దాం తో నేను షాక్ అయ్యాను అంటూ సరదాగా చెప్పారు మహేశ్వరి. కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.



# పెద్ది' ఫస్ట్‌సింగిల్ అప్పుడే

సాధారణంగా క్రీడా నేపథ్య చిత్రాలంటే ఏదో ఒక ఆట మీద నడుస్తుంటాయి. కానీ 'పెద్ది' అలా కాదు. ఇందులో కథానాయకుడు రామ్‌చరణ్ ఏ ఆటనైనా ఆడగలిగే ప్రతిభాసామర్థ్యాలున్న ఆటకూలీగా కనిపిస్తాడని సమాచారం. దాంతో ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేస్తున్నది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్నది. వచ్చే ఏడాది మార్చి 27న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ గురించి అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.తాజా సమాచారం ప్రకారం దసరా కానుకగా ఈ సినిమాలోని తొలి గీతాన్ని విడుదల చేయబోతున్నారని తెలిసింది. నాయకానాయికలు రామ్‌చరణ్, జాన్వీకపూర్‌లపై చిత్రీకరించిన మెలోడీ గీతమిదని, దీనికి ఏ.ఆర్.రెహమాన్ అద్భుతమైన ట్యూన్ సమకూర్చారని అంటున్నారు. ఈ చిత్రాన్ని గ్లోబల్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నందున ఓవైపు షూటింగ్ జరుపుతూనే..దసరా నుంచి ప్రమోషనల్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నది మేకర్స్ ఆలోచనగా చెబుతున్నారు. జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.



# 'ఓజీ'లో ప్రకాశ్ రాజ్ షాక్ అవుతున్న ఫ్యాన్స్



పవన్‌కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగాసినిమాలో నటించిన ఒక్కొక్క పాత్రను రివీల్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా ఈ సినిమాలో నటుడు ప్రకాశ్ రాజ్ నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ప్రకాశ్ రాజ్ ఇందులో సత్యదాదా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది. అయితే గత కొన్ని రోజులుగా ప్రకాశ్ రాజ్ %-% పవన్ కళ్యాణ్ మధ్య మాటల యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రకాశ్ రాజ్ ఓజీలో నటిస్తుండటంతో ఫ్యాన్స్ అందరూ షాక్‌కి గురయ్యారు.

# పదో రోజు లవ్ ట్రాక్‌ల హంగామా,



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 పదో రోజు ఎపిసోడ్ మొత్తం లవ్ ట్రాక్‌లతోనే సందడి చేసింది . గత సీజన్లలో కొన్ని ట్రాక్‌లు పెద్దగా వర్కౌట్ కాకపోయినా, ఈసారి మాత్రం బిగ్ బాస్ కంటెంట్ కోసం వాటిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు కనిపించింది. దాంతో పులిహోర వ్యవహారాల చుట్టూనే ఎపిసోడ్ మొత్తం సాగింది. చివర్లో కెప్టెన్సీ టాస్క్ హైలైట్‌గా నిలిచింది. మొదటి వారం నుంచే క్లోజ్‌గా ఉన్న రీతూ చౌదరీ, పవన్ కళ్యాణ్ లవ్ ట్రాక్ ఇప్పుడు కొత్త మలుపు తీసుకుంది. రీతూ పులిహోర కలుపుతుంటే, పవన్ కూడా స్పందిస్తూ ప్రశంసలు కురిపించాడు. ఆమెను "ఏంజెల్ చాలా క్యూట్‌గా ఉన్నావు" అని పొగడగా, రీతూ ఫిదా అయిపోయింది. తనూజ అబ్బాయి, ఇమ్మాన్యుయెల్ అమ్మాయి పాత్రలు వేసుకుని సరదాగా మాట్లాడుకోవడం, ముద్దులు పెట్టుకోవడం ఆడియెన్స్‌కి కిక్ ఇచ్చింది. ఇక్కడితో ఆగకుండా తనూజ మరో ట్రాక్‌ను రహస్యంగా నడిపించింది.మరింత మసాలా జోడించింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861